# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ శనివారం, 21 మార్చి-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## ఇదొక బోగస్ బడ్జెట్..



## ఇచ్చిన హామీలన్ని నెరవేర్చేదాకా..
# కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీస్తాం



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

హైదరాబాద్, మార్చి 20: ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల్సిందేనని స్పష్టం చేశారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. ఆరు గ్యారంటీలు మిగతా 3లో..



# రాష్ట్ర మొత్తం బడ్జెట్ 3,24,234 కోట్లు..

- బడ్జెట్‌లో కొత్త పథకాలు
- సంక్షేమ రంగానికి అధిక మొత్తంలో నిధులు
- వీరికి భారీగా లబ్ది..అమలు ముహూర్తం..!!
- ఆర్ధిక సంవత్సరంలో రెండు లక్షల మేర కొత్త పెన్షన్లు మంజూరు


హైదరాబాద్, మార్చి 20: తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ లో కొత్త పథకాలను ప్రకటించింది. సంక్షేమ రంగానికి అధిక మొత్తం లో నిధులు కేటాయించారు. కొత్తగా ప్రతీ కుటుంబానికి రూ 5 లక్షల భీమా సదుపాయం కల్పించే లా నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా మిగతా 3లో..

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం విలువ రూ.3,24,234 కోట్లుగా ఆయన వెల్లడించారు. రెవెన్యూ వ్యయం రూ.2,34, 406 కోట్లుగా, మూలధన వ్యయం రూ.47,267 కోట్లు, తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లుగా పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధి రేటు 10.2 శాతమని ప్రకటిం చారు.ఈ బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖకు 26,674 కోట్లు, వ్యవసాయ శాఖకు 23,179 కోట్లు, విద్యుత్ శాఖకు 21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు 7,366 కోట్లు, పశుసంవర్ధక శాఖకు 1,529 కోట్లు, వైద్య శాఖకు 13,679 కోట్లు, కార్మిక శాఖకు 998 కోట్లు, పర్యాటక రంగానికి 1,224 కోట్లు, మహిళా శిశు సంక్షేమ శాఖకు 3,143 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.7,937 కోట్లు, బీసీ సంక్షేమానికి 12,511 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి రూ.3,769 కోట్ల చొప్పున కేటాయించారు.అదేవిధంగా పట్టణాభివృద్ధి, పురపాలక శాఖకు రూ.17,907 కోట్లు, న్యాయశాఖకు రూ.2,367 కోట్లు, రవాణా శాఖకు రూ.12,759 కోట్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు రూ.33,688 కోట్లు, ఐటీ శాఖకు రూ.875 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ.3,490 కోట్లు, చేనేతకు రూ.258 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.7,430 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు రూ.22,615 కోట్లు, రాజీవ్ యువ వికాసానికి రూ.6 వేల కోట్లు,



శాంతిభద్రతలకు రూ.11,907 కోట్లు, గోదావరి పుష్కరాలకు రూ.500 కోట్ల చొప్పున కేటాయించినట్లు భట్టి తెలిపారు.

## ఇండియా-కువైట్ మధ్య
# విమాన సర్వీసుల పునరుద్ధరణ..



- జజీరా ఎయిర్‌వేస్‌కు ప్రత్యేక అనుమతి

మిగతా 4లో..

# ఇది ఫేకెస్ట్ ప్రభుత్వం..

- రివిజన్, ఫ్యాబ్రికేటెడ్ బడ్జెట్ : కవిత ధ్వజం
- మంత్రులు ఒకరిని మించి ఒకరు ఫేక్ ముచ్చట్లు: కవిత
- ప్రభుత్వానికి విజన్ లేదని అందుకే రివిజన్ బడ్జెట్
- అప్పుల డబ్బులు ఏం చేస్తున్నారు
- నిరుద్యోగంలో తెలంగాణా రైజింగ్

హైదరాబాద్, మార్చి 20: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. ఇది ఫేక్, రివి జన్, ప్యాబ్రికేటెడ్ బడ్జెట్ అంటూ నిప్పులు



చెరిగారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో అన్ని వర్గాల వారిని మోసం చేస్తారని కవిత మండిపడ్డారు. బీసీలు, మహిళలు, నిరుద్యోగులు, రైతులు, వికలాంగులు అందరినీ మోసం చేశారని కవిత ధ్వజమెత్తారు.ఒక్కో కుటుంబంపై రూ.9లక్షల అప్పుమోపారన్నారు. బడ్జెట్ లో తెలంగాణ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఒకరిని మించి ఒకరు ఫేక్ ముచ్చట్లు చెబుతున్నారని మండిపడ్డారు.మోడీ బడే భాయ్ అని ఢిల్లీకి పోయి వందరూపాయలు కూడా తేలేదని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ మా హైదరాబాదీ సలీం ఫేక్ మిగతా 3లో..

## అట్టహాసంగా
# గద్దర్ అవార్డ్స్

- చిరంజీవికి ఎన్టీఆర్ అవార్డు..



హైదరాబాద్, మార్చి 20: హైదరాబాద్ హైటెక్స్‌లో తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025 ప్రదానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎంతో పాటుగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, సలహాదారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, ప్రముఖ సినీ నటులు చిరంజీవి, కమల్ హాసన్, నాగార్జున, ఇతర సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ మేరకు అవార్డు గ్రహీతలకు తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025 ను సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఇక మెగాస్టార్ చిరంజీవి ఎన్టీఆర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన సంగతి తెలిసిందే. మార్చి 19 గురువారం నిర్వహించిన ప్రదానోత్సవంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డికి చిరంజీవి మిగతా 3లో..

## ఇరాన్ వార్
# ముగించేస్తాం..!

- అమెరికా మంత్రి సంచలన ప్రకటన..!

హైదరాబాద్‌ ఇరాన్, మార్చి 20: ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్కు లిసి చేస్తున్నదాడులు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరాన్ లో నాయకత్వ మార్పు టార్గెట్ గా చేపట్టిన ఈ దాడులు ఇప్పుడు దారీ తెన్నూ లేకుండా పోయాయి. ముఖ్యంగా ఈ దాడులు చమురు క్షేత్రాలకు విస్తరించడం, ప్రపంచ వ్యాప్తంగా చమురు, గ్యాస్ కొరత ఏర్పడటం, స్టాక్ మార్కెట్లు కుప్పకూలు తుండటం వంటి పరిణామాల నేపథ్యంలో అమెరికాపై ఒత్తిడి పెరిగిపోతోంది. దీంతో ఇవాళ అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సె త్ కీలక ప్రకటన చేశారు. పెంటగాన్‌లో ఇవాళ జరిగిన ప్రెస్ మీట్ అమెరికా రక్షణ మంత్రి



పీట్ హెగ్సెత్ ఇరాన్ యుద్ధాన్ని ముగిస్తానని ప్రతిజ్ఞ చేశా రు. గత వారం ఇరాక్‌లో మరణించిన ఆరుగురు అమెరికా సైనికుల కుటుంబాలతో తాను మాట్లాడా నని, వారు పని పూర్తయ్యే వరకు ఆగవద్దని తనను, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కోరారని ఆయన తెలిపారు. అయితే ఇరా న్‌తో సం ఘర్షణ శాశ్వత యుద్ధం కాదని ఆయన తేల్చేశారు. ఇది ఇరాక్ మిగతా 3లో..

## ఐదు చలాన్లు దాటితే
# అంతే సంగతి



- మీ లైసెన్స్, ఆర్సీ కట్!

హైదరాబాద్, మార్చి 20: తెలంగాణలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు, పెండింగ్ చలాన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ఇకపై ట్రాఫిక్ జరిమానాలను నిర్లక్ష్యం చేస్తే కేవలం జరిమానాతోనే సరిపెట్టకుండా, వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనం రిజిస్ట్రేషన్ కార్డు (RC)ను కూడా ఫ్రీజ్ చేసేలా రవాణా శాఖ కొత్త మార్గ దర్శకాలను సిద్ధం చేస్తోంది. పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వారిని కట్టడి చేయడమే లక్ష్యంగా ఈ వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు. చలాన్ల విషయంలో వాహనదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను పారదర్శకగా పరిష్కరించేందుకు ప్రభుత్వం 'గ్రీవెన్స్ రెడ్రెసల్ అథారిటీ'ని నియమించనుంది. దీనికి సంబంధించిన ప్రాథమిక నోటి ఫికేషన్ మరికొద్ది రోజుల్లోనే విడుదల కానుంది. ఇకపై చలాన్లపై అభ్యంతరాలు ఉంటే కేవలం ఆన్‌లైన్ పోర్టల్ ద్వారానే ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఆఫ్‌లైన్ దరఖాస్తులకు తావుండదు. అధికారులు ఆ ఫిర్యాదులను పరిశీలించి, తమ నిర్ణయాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో (ఈమీ లేదా మెయిల్) వాహనదారులకు తెలియజేస్తారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ (మల్కాజిగిరి) వంటి ప్రధాన కమిషనరేట్లలో ట్రాఫిక్ డీసీపీలు ఈ వివాదాలను పరిష్కరిస్తారు. మిగతా 3లో..

# కేబినెట్‌లోకి విజయశాంతి

- పీసీసీ చీఫ్ మార్పు - ఆ ఇద్దరూ ఔట్...!!
- అసెంబ్లీ సమావేశాలు పూర్తయిన తరువాత భారీ ప్రక్షాళన

హైదరాబాద్, మార్చి 20: ముఖ్యమంత్రి రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం - పార్టీ ప్రక్షాళన దిశగా హైకమాండ్‌తో చర్చలు చేసారు. డీసీసీల నియామకం పూర్తి కావటంతో.. మంత్రివర్గంలో మార్పుల పైన కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా టీపీసీసీ చీఫ్ మార్పు ఖాయంగా కనిపిస్తోంది. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా రేవంత్ వ్యూహాత్మక



నిర్ణయాలు తీసుకుంటున్నారు. రాములమ్మకు మంత్రి పదవి ఖాయమని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న కేబినెట్ లో ఇద్దరిని తెలిగించే ఛాన్స్ కనిపిస్తోంది. కొత్తగా ముగ్గురు కేబినెట్‌లోకి రానున్నారు. తెలంగాణ మంత్రివర్గంలో కీలక మార్పులకు రంగం సిద్ధం అవుతోంది. కొందరు మంత్రుల పని తీరు.. వివాదాలు.. రాష్ట్రంలో పార్టీ బలోపేతం దిశగానూ కొత్త వ్యూహాల పైన కసరత్తు జరుగుతోంది. అందులో భాగంగా మిగతా 3లో..

## మెడికల్ పీజీ సీట్ల భర్తీపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన
# యాజమాన్యాలు



ఢిల్లీ, మార్చి 20 : తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మెడికల్ పీజీ సీట్ల భర్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టునువైద్య విద్య కళాశాల యాజమాన్యాలు ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28వ తేదీతో కౌన్సెలింగ్ ముగిసిందని తెలిపాయి. ఆ తేదీకి ఆంధ్రప్రదేశ్‌లో 246 సీట్లు, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని మిగతా 3లో..

# హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత..

హైదరాబాద్, మార్చి 20: హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న తనిఖీల్లో భాగంగా, మాదాపూర్ పోలీసులు తాజాగా ఒక భారీ డ్రగ్ రాకెట్‌ను ఛేదించారు. పక్కా సమాచారంతో జరిపిన ఈ దాడిలో ఓ నిందితుడిని అరెస్ట్ చేసి, సుమారు రూ.4.5 లక్షల విలువైన మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. మార్చి 19వ తేదీన మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీ రోడ్డులో కొందరు వ్యక్తులు డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులకు ముందస్తుగా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆ ప్రాంతంలో నిఘా పెట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనుమానాస్పదంగా కనిపించిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది.అరెస్టయిన నిందితుడిని ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాకు చెందిన పరుసముల దినేశ్(28)గా గుర్తించారు. వృత్తిరీత్యా కారు మెకానిక్ అయిన దినేశ్,



సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఈ డ్రగ్స్ దందాలోకి దిగినట్లు తెలుస్తోంది.నిందితుడి వద్ద తనిఖీలు చేయగా విక్రయానికి సిద్ధంగా ఉంచిన డ్రగ్స్ బయటపడ్డాయి. సుమారు 920 గ్రాముల వీడ్ ఆయిల్ (హ్యాష్ ఆయిల్) స్వాధీనం చేసుకున్నారు. మిగతా 3లో..

# తెలంగాణ శాసనసభ సోమవారానికి వాయిదా

హైదరాబాద్, మార్చి 20: తెలంగాణ శాసనసభ వాయిదా పడింది. ఈరోజు సభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రిభట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.3,24, 234 కోట్లభారీ బడ్జెట్‌ను అసెం బ్లీలో ప్రవేశపెట్టారు ఆర్థిక మంత్రి. ఈ బడ్జె ట్‌లో వ్యవసాయం, విద్య, ప్రజా క్షేమం, సా మాజిక న్యాయానికి పెద్దపీట వేసింది సర్కా ర్. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెం బర్ వన్ స్థానంలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. 'మేం



పాలకులం కాదు.. ప్రజలకు సేవకులం' అని భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్ ప్రసంగం పూర్తి అయిన అనంతరం స్పీకర్ సభను సోమవారానికి వాయిదా వేశారు.

## అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్..



- బడ్జెట్ ప్రతులను చింపిపారేసిన ప్రతిపక్ష సభ్యులు

హైదరాబాద్, మార్చి 20: తెలంగాణ అసెంబ్లీలో ఇవాళ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా మోసమని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మండిపడింది. బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు బడ్జెట్ ప్రతులను చింపిపారేశారు. అనంతరం సభ నుంచి వాకౌట్ చేశారు. దాంతో అసెంబ్లీలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌కు నిరసనగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ప్రారంభించగానే.. బీఆర్ఎస్ సభ్యులు వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ప్రజలను 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోందంటూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ చెవుల్లో పూలు పెట్టుకుని సభ నుంచి బయటికి వచ్చారు.ముందుగా బడ్జెట్ ప్రసంగం మొదలవగానే.. ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ముఖ్యంగా 'ఆరు గ్యారంటీల' అమలు తీరుపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం సభ నుంచి బయటికి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ వద్దకు చేరుకుని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.'తులం బంగారం మోసం మోసం' అని నినాదాలు చేస్తూ ప్రభుత్వం పేద మహిళలను వంచించిందని విమర్శించారు. 'రెండు లక్షల ఉద్యోగాలు మోసం మోసం' అని నినదిస్తూ యువతకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. ఇక 'బడ్జెట్ మోసం మోసం' అని నినాదాలు చేస్తూ ఈ బడ్జెట్‌లో పేదలకు, రైతులకు, మహిళలకు ఎలాంటి న్యాయం జరగలేదని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు.

## భద్రాచలంలో విషాదం..



### గోదావరిలో ఐదుగురు యువకులు గల్లంతు

భద్రాచలం, మార్చి 20 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో తీవ్ర విషాదం నెలకొంది. శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనార్థం వచ్చిన ఐదుగురు యువకులు భద్రాచలంలో ఉంటున్న వారిద్దరి స్నేహితులతో కలిసి ఏడుగురు విద్యార్థులు గోదావరి నదిలో స్నానానికి దిగగా అందులో ఐదుగురు విద్యార్థులు గల్లంతయ్యారు. ఈ సంఘటన భద్రాచలం శివారులోని వేలేరు ప్రాంతంలో చోటుచేసుకుంది. బయటపడ్డ విద్యార్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి రామయ్యను దర్శించుకోవడానికి ఐదుగురు యువకులు భద్రాచలం వచ్చారు. అనంతరం పట్టణ శివారులోని వేలేరు ప్రాంతంలో ఉన్న గోదావరి నదిలో స్నానాలు చేయడానికి దిగారు. నది ప్రవాహం లోతుగా ఉండటంతో ఒక్కసారిగా ఐదుగురు యువకులు నీటిలో కొట్టుకుపోయారు. గల్లంతైన వారి వివరాలు సతీశ్, నవదీప్, తేజజ్ఞ, అభిరామ్, శ్రీకర్ గా గుర్తించారు. వీరితో పాటు ఉన్న మిగతా ఇద్దరు యువకులు సురక్షితంగా బయటపడి సమాచారాన్ని అందించారు.

కొనసాగుతున్న గాలింపు చర్యలు..సమాచారం అందుకున్న వెంటనే భద్రాచలం పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎస్ఐలు సతీశ్, శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు ముమ్మరంచేశారు. ఫైర్ సిబ్బంది కుమార్, హరీశ్, సతీశ్‌లతో పాటు స్థానిక గజ ఈతగాళ్లు నదిలో యువకుల కోసం గాలిస్తు న్నారు. ప్రస్తుతానికి గల్లంతైన వారి ఆచూకీ లభించకపోవడంతో యువకుల కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆందోళన చెందుతున్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి ఇంటిని ముట్టడించిన ఆశా కార్యకర్తలు



హైదరాబాద్, మార్చి20: తమ డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఇంటిని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ముట్టడించారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే కోరుతూ పెద్ద సంఖ్యలో ఆశా కార్యకర్తలు అక్కడికి చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొన్ని రోజులుగా ఆశా కార్యకర్తల సమస్యలపై పోరాటాలు చేస్తున్నా గాని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సీఐటీయూ నాయకులు ఆరోపించారు.ఆశా వర్కర్లకు రూ. 18 వేలు వేతనం వెంటనే అమలు చేయాలని, ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారం తగ్గించి, అదనపు భత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆశా వర్కర్లకు కూడా వర్తింపజేయాలన్నారు. గర్భిణిలు, శిశు సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశాలకు ప్రత్యేక గౌరవ వేతనం ఇవ్వాలి. ప్రమాద బీమా,ఆరోగ్యబీమా, పెన్షన్ వంటి సదుపాయాలు కల్పించాలన్నారు.

# ఇదొక బోగస్ బడ్జెట్..
# అన్ని వర్గాలకు మొండి చేయి

- మాజీ మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్, మార్చి 20: తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు పెదవి విరిచారు. ఇదొక ఝూటా బడ్జెట్ అని, బోగస్ బడ్జెట్ అని ఆయన మండిపడ్డారు. ఈ బడ్జెట్‌తో ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగుల సమస్యలను, ఆర్టీసీ కార్మికుల సమస్యలను, నిరుద్యోగల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చిన పింఛన్ పెంపు హామీలను కూడా సర్కారు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.ఈ బడ్జెట్‌లో సకలజనుల దక్కింది గుండు సున్నా తప్ప ఏమీ లేదని హరీష్‌రావు విమర్శించారు. అంకెలగారడీ, మాటల గారడీ తప్ప ప్రభుత్వానికి పేదలపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదనే విషయం ఈ బడ్జెట్ ద్వారా అర్థమవుతోందన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ప్రజలకు అభయహస్తమని హామీ ఇచ్చారని, ఇప్పుడు మూడో బడ్జెట్‌లో కూడా రిక్తహస్తమే మిగిల్చారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడేళ్లు కాలేదుగానీ మూడున్నర లక్షల కోట్లు అప్పులు చేసిందని, తెచ్చిన ఆ అప్పుతో ఏం చేశారని ప్రభుత్వాన్ని నిలదీశారు.బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడితే.. కాంగ్రెస్ తన రెండున్నరేళ్ల పాలనలో వెనుకపడేసిందని హరీష్‌రావు విమర్శించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా భట్టి అంబేద్కర్ సూక్తులు, రాజ్యాంగ విలువలను వల్లెవేశారని, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనుక కూసోబెట్టుకుని రాజ్యాంగ విలువల గురించి ఆయన మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు.

## అంకెల గారడీ..ప్రజా వంచన బడ్జెట్

- మాజీ మంత్రి వేముల



హైదరాబాద్,మార్చి 20: తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడీగా ప్రజలను మోసం చేసేదిగా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. బడ్జెట్‌తో ప్రజలకు ఒరిగేది శూన్యమని పేర్కొన్నారు. మహిళలు,పేద ప్రజలను, నిరుద్యోగులను వంచించిన బడ్జెట్ అని ఆరోపించారు. ఆరు గ్యారంటీలకు మంగళం పాడిన బడ్జెట్ అని పేర్కొన్నారు.ప్రజలకు ఉపయోగపడే స్కీమ్‌లకు సరైన కేటాయింపులు లేవని, అవినీతి అవకాశాలు ఉన్న ప్రాజెక్టులకు భారీ నిధులు కేటాయించారని వెల్లడించారు.గత సంవత్సరం బడ్జెట్ అంచనాలను ఈ ప్రభుత్వం అందుకోలేక పూర్తిగా విఫలమైందని ఇప్పటికే స్పష్టమైందని అన్నారు. అయినా కూడా మళ్లీ అదే విధంగా అంకెల మాయాజాలంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని అన్నారు.కోటి 58 లక్షల మహిళలకు ఇస్తానన్న రూ. 2,500 చేయూత పథకం ప్రస్తావనే లేదు. వృద్దులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు పెన్షన్‌ను రూ. 4 వేలకు పెంపు కేటాయింపులు లేవు.తులం బంగారం హామీ పూర్తిగా మర్చిపోయారు.జాబ్ క్యాలెండర్‌ను పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు.రైతు భరోసా పేరుతో హామీలు ఇచ్చినా, ఇప్పటి వరకు మూడు పంటలకు ఎగ్గొట్టారని, ఆచరణకు సాధ్యం కానీ రాజీవ్ యువవికాసానికి మాత్రం బడ్జెట్ లో ప్రతి సారి కేటాయింపులు చేస్తూ వస్తున్నారని ఆరోపిం చారు.ఈ ప్రభుత్వానికి భూములపై ఉన్న ప్రేమ, ప్రజలకు ఇచ్చిన హామీలపై లేదని తెలిపారు.

## బడ్జెట్‌లో జర్నలిస్టులకు మొండి చేయి

- హెల్త్‌కార్డ్‌లు రద్దు చేసినట్లేనా ?
- టీయూడబ్ల్యూజే ఆరోపణ

హైదరాబాద్,మార్చి 20: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ ఆరోపించారు. బడ్జెట్‌లో జర్నలిస్టుల సంక్షేమ నిధి, ఇళ్ల స్థలాలు, హెల్త్ స్కీమ్ ముచ్చట అసలే లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వంలో కంటే తాము అధికంగా సంక్షేమం కోసం నిధులు కేటాస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జర్నలిస్టులను పూర్తిగా విస్మరించారని దుయ్యబట్టారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో అదనంగా 100 కోట్లు సంక్షేమ నిధిని కేటాయిస్థానని చెప్పి ప్రస్తుత బడ్జెట్‌లో కూడా చిల్లి గవ్వ కేటాయించకపోవడం అన్యాయం అన్నారు.ఇళ్ల స్థలాల ప్రస్తావన చేయకపోవడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని జర్నలిస్టుల సంఘాల నాయకులు పలుమార్లు కోరినా హెల్త్ కార్డు సంబంధించిన అంశమే బడ్జెట్ ప్రసంగంలో లేక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ తీరును పరిశీలిస్తే జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతను అందించే జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్‌ను ఈ ప్రభుత్వం శాశ్వతంగా రద్దు చేసిందా అనే అనుమానం కలుగుతుంద న్నారు.ఇది తెలంగాణ జర్నలి స్టులకు పూర్తిగా అన్యాయం చేసిన బడ్జెట్‌గా తాము భావిస్తున్నట్లు ప్రకటించారు. ఈ బడ్జెట్‌పై తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, టీయూడబ్ల్యూ జె కోశాధికారి యోగానంద్ బడ్జెట్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు.

# బడ్జెట్‌లో ఉద్యోగులు-మహిళలకు కొత్త వరాలు

- పెన్షన్, 'కళ్యాణ లక్ష్మీ' పెంపు
- పెన్షన్లు విడతల వారీ పెంపు
- విద్యా శాఖకు భారీ కేటాయింపులు



హైదరాబాద్, మార్చి 20: తెలంగాణ ప్రభుత్వం మహిళలు.. ఉద్యోగులు.. విద్యార్థుల కోసం కొత్త నిర్ణయాలు ప్రకటించేందుకు సమాయత్తం అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను మరి కాసేపట్లో అసెంబ్లీ ముందు ఉంచనుంది. మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన మండలిలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈసారి బడ్జెట్ రూ.3.35 లక్షల కోట్లకు పైగానే ఉంటుందని సమాచారం. రేవతి నక్షత్రం, అభిజిత్ లగ్నం ముహూర్తాన ఈ మధ్యాహ్నం ప్రభుత్వం 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్ రూ.3,04,965 కోట్లు కాగా... దీనికి మరో 10 శాతం మేర పెంచి బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిసింది. ఈ బడ్జెట్‌ను ఆమోదించడానికి రాష్ట్ర క్యాబినెట్ ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఎన్నికల పెండింగ్ హామీల ను ఈ బడ్జెట్ లో ప్రస్తావించే అవకాశం ఉంది. కల్యాణ లక్ష్మి పథకం కింద ప్రస్తుతం ఇస్తున్న రూ.1,00,116లతో పాటు తులం బంగారం ఇస్తామని 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. తులం బంగారానికి బదులు కల్యాణ లక్ష్మి కింద ప్రస్తుతం ఇస్తున్న రూ.1,00,116లకుమరో రూ.50 వేలు కలిపి రూ.1,50,116 ఇవ్వాలని బడ్జెట్‌లో ప్రతిపాదించే అవకాశం ఉంది. అదే విధంగా ఇటీవలే ప్రభుత్వం ఉద్యోగులకు ఆరోగ్య పథకాన్ని(ఈహెచ్‌ఎస) సర్కారు ప్రకటించింది. ఉద్యోగుల మూల వేతనాల నుంచి 1.5 శాతం చొప్పున ప్రతి నెలా మినహాయించి, ఈహెచ్ఎస్ కార్పస్ ఫండ్‌లో కలుపుతారు. ఇలా మొత్తం రూ.528 కోట్లు జమ కానున్నాయి. ఇంతే మొత్తం రూ.528 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద బడ్జెట్‌లో కేటాయించే అవకాశా లున్నాయి. ఇక, పెన్షన్ ప్రస్తుతం ఉన్న రూ 2,116 ను రూ 500 పెంచి అమలు చేసే దిశగా ఆలోచన చేస్తున్నారు. దశల వారీగా పెంచాలని భావిస్తున్నారు. దీని పైన బడ్జెట్ లో స్పష్టత ఇవ్వనున్నారు.అదే విధంగా రైతు భరోసా, రైతు బీమా, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, సన్నాలకు రూ.500 చొప్పున బోనస్, సబ్సిడీ బియ్యం వంటి పథకాలకు తగినన్ని నిధులు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక, బడ్జె ట్‌లో ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాలకు పెద్ద పీట వేయనున్నట్లు సమాచారం. జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించే అవకాశం ఉంది. ప్రస్తుతం పాఠశాల వరకే ఈ పథకం అమలవుతోంది. దీనిని కాలేజీ విద్యార్థులకు కూడా అమలు చేస్తామని ఇదివరకే ప్రభుత్వం ప్రకటించింది. పాఠశాలల్లో 'ముఖ్యమంత్రి బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్'ను కూడా ఈ బడ్జెట్ లో ప్రతిపాదించ నున్నట్లు తెలిసింది. ఒకటో తరగతి నుంచి జూనియర్ కాలేజీ వరకు దీనిని అమలు చేయనున్నట్లు సమాచారం. ఈ పథకం కింద దాదాపు 21 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారని భావిస్తున్నారు. గిగ్ వర్కర్లకు ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురానుంది. గిగ్ వర్కర్ల సంక్షేమానికి 'వెల్ఫేర్ ఫండ్'ను ప్రకటించనుందని సమాచారం. దేవాదాయ శాఖ పరిధిలోని వృద్ధ అర్చకులకు పెన్షన్లను కూడా బడ్జెట్‌లో ప్రతిపాదించే అవకాశాలు కనిపిస్తున్నాయి.


## తమిళనాడులో ఘోర ప్రమాదం..




- టెంపో, టూవీలర్‌ను ఢీకొన్న బస్సు..
- 8 మంది మృతి

తమిళనాడు, మార్చి 20: తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అదుపుతప్పి వేగంగా వచ్చిన ప్రభుత్వ బస్సు.. ఒక టెంపోను, బైకును ఢీకొంది. ఈ ఘటనలో 8 మంది మరణించారు. ఈ ప్రమాదం తమిళనాడులోని అరియనూర్ సమీపంలో, ఉత్తమ సోలాపురం వద్ద, సేలం జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. తమిళనాడు స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (టీఎన్ఎస్‌టీసీ)కి చెందిన బస్సు 40 మంది ప్రయాణి కులతో కోయంబత్తూర్ నుంచి సేలం బయల్దేరింది. బస్సు వేగంగా వెళ్తుండగా, అదుపుతప్పి తన లేన్ దాటి పక్కకు వచ్చింది. వెంటనే రోడ్డుపై డివైడర్ దాటి మరోవైపు రోడ్డుపైకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో అదే రోడ్డుపై అటు నుంచి వస్తున్న టెంపో వాహనాన్ని (గూడ్స్ ఆటో) ఢీకొంది. ఆ తర్వాత అటు నుంచే వస్తున్న బైకును ఢీకొంది. ఈ ఘటనలో టెంపోలోని వారితోపాటు, బైకుపై వెళ్తున్న వారిపై నుంచి బస్సు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఎనిమిది మంది మరణించారు. టెంపోలో మొత్తం 10 మంది ఉన్నారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు, సమీప బంధువులు. ఒక వేడుకకు వెళ్లి తిరిగి వస్తుండగా బస్సు ఢీకొంది. ఘటనలో ఎనిమిది మంది మరణించగా, మరికొందరికి గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నారు.మృతులను సెల్వరాజ్, మురుగన్, అమూధ, మణికందన్, ఇరుసాయి, సత్య (మణికందన్ భార్య), ఐదేళ్ల నితీష, 11 నెలల జీవికగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఇతర అధికారులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బస్సులోని ప్రయాణికులు గాయాలతో బయటపడ్డారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ఘటన అక్కడి సీసీ కెమెరాలో రికార్డైంది.

## ఇండియా-కువైట్ మధ్య విమాన సర్వీసుల పునరుద్ధరణ..



### జజీరా ఎయిర్‌వేస్‌కు ప్రత్యేక అనుమతి

ఇరాన్, మార్చి 20: ఇరాన్ యుద్ధ సంక్షోభ సమయంలో కువైట్-ఇండియా మధ్య విమాన సర్వీసులపై భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జజీరా ఎయిర్‌వేస్‌కు ప్రత్యేక అనుమతి ఇచ్చి ఇరు దేశాల మధ్య విమానాలు నడిపేందుకు అంగీకరించింది. దీంతో ఇరు దేశాల మధ్య, జజీరా ఎయిర్‌వేస్ విమాన సర్వీసులు ప్రారంభం కాబోతున్నాయి. ప్రాంతీయ వైమానిక మార్గాల మూసివేత కారణంగా ఏర్పడిన ప్రయాణ సమస్యలను తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కువైట్‌లో భారత రాయబారి పరమితా త్రిపాఠి వెల్లడించారు.గురువారం సాయంత్రం భారత రాయబార కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ విషయాన్ని వెల్లడించారు. ఇరాన్ యుద్ధం కారణంగా 2026 ఫిబ్రవరి 28 నుండి కువైట్ వైమానిక మార్గాలు తాత్కాలికంగా మూసివేశారు. దీంతో అత్యవసరంగా భారత్‌కు వెళ్లాల్సిన ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ పరిస్థితిలో, భారత రాయబార కార్యాలయం నిరంతరం అధికారులతో సంప్రదింపులు కొనసాగిస్తూ సహాయం అందిస్తోంది. "అత్యవసర ప్రయాణం అవసరమైన వారికి, సౌదీ విమానాశ్రయాల ద్వారా ట్రాన్సిట్ సౌకర్యం కల్పిస్తున్నాం. దీనిలో భాగంగా రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, సౌదీ ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ఇప్పటివరకు 1,100 మందికి పైగా భారతీయులకు సౌదీ ట్రాన్సిట్ వీసాలు పొందేలా సహాయం చేశాం" అని ఆమె తెలిపారు.అలాగే, మానవతా కారణాల దృష్ట్యా మరణించిన వారి మృతదేహాలను భారత్‌కు తరలించే ప్రక్రియలో కూడా కువైట్ అధికారులతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. "ఇప్పటివరకు 17 మృతదేహాలను భారత్‌కు పంపించాం. ఈ ప్రక్రియను తక్కువ సమయంలో పూర్తి చేయగలిగాం" అని త్రిపాఠి అన్నారు.

## బీసీల ఆగ్రహం చూస్తారు..

### ప్రభుత్వంపై గంగుల కమలాకర్ ఫైర్



హైదరాబాద్, మార్చి 20: తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తీవ్ర విమ ర్శలు గుప్పించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీలకు కేటాయించాల్సిన రూ.20 వేల కోట్ల బడ్జెట్ ఎటు పోయిందని ప్రశ్నించారు. ప్రభుత్వం బీసీల గొంతు కోసిందని.. వారిని మోసం చేసిందని ఆరోపించారు. తులం బంగారం ఇస్తామని ఇవ్వకుండా చెవిలో పూలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వ డొల్లతనం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చిందని మంత్రి ప్రకటించారని.. ఇప్పుడేమో కేసీఆర్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని అబద్ధాలు చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల బడ్జెట్‌లో కోతల విధించారని.. ఇంతలా కోతల విధించిన బడ్జెట్‌ను ఇప్పుడే చూస్తున్నానని విమర్శించారు. బీసీల ఆత్మగౌరవ భూములను లాగే ప్రయత్నాలు చేస్తున్నారని.. బీసీల చెవిలో పువ్వులు పెట్టి మోసం చేశారని ఆరోపించారు. త్వరలోనే బీసీల ఆగ్రహం చూస్తారని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు.

# అందరికీ హెల్త్ ప్రొఫైల్!

- వైద్యరంగంలో 'తెలంగాణ రైజింగ్'
- వైద్య విద్య విస్తరణ
- పడకల సంఖ్యలో సరికొత్త రికార్డు
- ఆసుపత్రుల బలోపేతం - కొత్త సేవలు



హైదరాబాద్, మార్చి 20: రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రజా ఆరోగ్య వ్యవస్థను ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. 2026-27 బడ్జెట్ ప్రసంగంలో భాగంగా వైద్యారోగ్య శాఖకు రూ.13,679 కోట్ల భారీ కేటాయింపులు ప్రతిపాదించారు. 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' లక్ష్యాలకు అనుగుణంగా మాతా శిశు ఆరోగ్యం, యువత సంక్షేమం, దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణతో పాటు మానసిక ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన వివరించారు. అభివృద్ధి చెందిన దేశాల తరహాలో రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి 'హెల్త్ ప్రొఫైల్' సిద్ధం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రజలందరి ఆరోగ్య సమాచారాన్ని క్రోడీకరించి వారికి డిజిటల్ హెల్త్ కార్డులు అందజేస్తామని, ఈ డేటా నిర్వహణలో అత్యంత గోప్యత పాటిస్తామని మంత్రి తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణను ప్రాథమిక హక్కుగా భావిస్తూ, చికిత్స ఆధారిత వ్యవస్థ నుంచి వ్యాధి నిరోధక వైద్య సేవల వైపు అడుగులు వేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరించే క్రమంలో జిల్లా కేంద్రాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు, వృద్ధులకు ప్రత్యేక క్లినిక్స్, పాలియేటివ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రత్యేకంగా 'మైత్రి క్లినిక్స్' అందుబాటులోకి తెచ్చారు. ఇప్పటి వరకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ సంస్థగా ఉన్న తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను (TVVP), దాని పరిధిలోని 12,720 పడకలను పూర్తిస్థాయి ప్రభుత్వ సెకండరీ హెల్త్ కేర్ విభాగంగా మారుస్తున్నట్లు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం కాగితాలకే పరిమితం చేసిన మెడికల్, నర్సింగ్ కళాశాలల నిర్మాణ పనులను ప్రస్తుత ప్రభుత్వం వాస్తవ రూపంలోకి తెచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు భట్టి విక్రమార్క. 2024లో కొత్తగా 4,540 బెడ్స్ అందుబాటులోకి రాగా, 2026 చివరి నాటికి సనత్‌నగర్, ఎల్‌బీ నగర్, అల్వాల్‌లోని టిమ్స్ (TIMS) ఆసుపత్రులు, నిమ్స్ (NIMS) విస్తరణ, వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా మరో 6,582 పడకలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం టెర్షియరీ కేర్ పడకల సంఖ్య 44,029కు చేరుకోనుంది. భారత ప్రజా ఆరోగ్య ప్రమాణాల (IPHS) ప్రకారం 'ప్రతి వెయ్యి మందికి ఒక పడక' ఉండాలన్న నిబంధనను తెలంగాణ గణనీయంగా అధిగమించడం గర్వకారణమని మంత్రి కొనియాడారు. వైద్య విద్యను సామాన్యులకు చేరువ చేసేందుకు ప్రభుత్వం యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టింది. కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతుండగా, ఇప్పటికే 9 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారా మెడికల్ కాలేజీలను ప్రారంభించినట్లు మంత్రి వివరించారు. వీటి ద్వారా స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీరడమే కాకుండా, సామాన్యులకు చేరువలో అత్యాధునిక వైద్యం అందుతుందని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.

## ఐదు చలాన్లు దాటితే అంతే



ఇతర నగర కమిషనరేట్లలో అదనపు డీసీపీలు, జిల్లాల్లో ఎస్పీ లేదా అదనపు ఎస్పీ స్థాయి అధికారులు గ్రీవెన్స్ అధికారులుగా వ్యవహరిస్తారు. రవాణా శాఖ పరంగా చూస్తే డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు, ఆర్టీఓలు చలాన్ల అభ్యంతరాలను పర్యవేక్షిస్తారు. సాంకేతిక లోపాలు, డేటా ఎంట్రీ పొరపాట్లు లేదా వాహనం విక్రయించిన తర్వాత వచ్చే పాత చలాన్ల వంటి సమస్యలను వీరు పరిష్కరిస్తారు. కొత్త విధానం ప్రకారం.. కెమెరాల ద్వారా నమోదైన ఉల్లంఘనలకు సంబంధించి 3 రోజుల్లోగా, నేరుగా తీసిన చలాన్లయితే 15 రోజుల్లోగా నోటీసులు పంపాలి. చలాన్ అందిన 45 రోజుల్లోపు వాహనదారుడు ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది. ఫిర్యాదు అందిన 30 రోజుల్లోపు అధికారులు దానిపై నిర్ణయం తీసుకోవాలి. ఒకవేళ అధికారుల నిర్ణయంపై సంతృప్తి చెందకపోతే, జరిమానాలో 50 శాతం చెల్లించి కోర్టును ఆశ్రయించవచ్చు. కోర్టు తుది నిర్ణయం ప్రకారం చలాన్ రద్దు లేదా చెల్లింపు ప్రక్రియ కొనసాగుతుంది. ప్రధానంగా ఏడాది కాలంలో ఒక వాహనంపై 5 కంటే ఎక్కువ చలాన్లు పెండింగ్‌లో ఉంటే, ఆ సమాచారం నేరుగా రవాణా శాఖకు చేరుతుంది. అప్పుడు అధికారులు సదరు వాహనదారుడి డ్రైవింగ్ లైసెన్స్‌ను గానీ, వాహనం ఆర్సీని గానీ బ్లాక్ చేస్తారు. ఒకసారి బ్లాక్ అయిన తర్వాత, పెండింగ్ చలాన్లు పూర్తిగా చెల్లిస్తేనే ఆర్టీఏ సేవలు (రెన్యూవల్స్, ట్రాన్స్‌ఫర్స్ వంటివి) తిరిగి యాక్టివేట్ అవుతాయి. ఈ కొత్త విధానంపై పూర్తి వివరాలతో కూడిన పోర్టల్ సమాచారం త్వరలోనే ప్రభుత్వం వెల్లడించనుంది.

## అట్టహాసంగా గద్దర్ అవార్డ్స్



ధన్యవాదాలు తెలిపారు. ఇక సినిమా అవార్డులు కొన్నాళ్లపాటు నిర్లక్ష్యానికి గురయ్యాయని తెలిపారు. సీఎంను ఎప్పుడు కలిసినా చిత్ర పరిశ్రమ అభివృద్ధి గురించే మాట్లాడతారని గుర్తుచేశారు. అయితే కళాకారులను ఉత్సాహపరచడంలో పక్క రాష్ట్రం కొంత వెనుకంజలో ఉందని.. సినిమాళ్లకు దగ్గరగా ఉండే చంద్రబాబు దీన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుతున్నట్లు చిరంజీవి పేర్కొన్నారు. చిత్ర పరిశ్రమ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఏ బాధ్యత ఇచ్చినా తీసుకుంటామని చిరంజీవి స్పష్టం చేశారు. ఇక ఉత్తమ నటుడిగా అక్కినేని నాగ చైతన్య (తండేల్), ఉత్తమ నటిగా నేషనల్ క్రష్ రష్మిక (ది గర్ల్‌ఫ్రెండ్), ఉత్తమ దర్శకుడిగా సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి మూవీ) తదితరులకు సీఎం రేవంత్ రెడ్డి అవార్డులను అందజేశారు. అలాగే పైడి జయరాజ్ అవార్డును కమలహాసన్ అందుకున్నారు. ఈ వేడుకలో పలువురు టాలీవుడ్ ప్రముఖులతోపాటు బాలీవుడ్ నుంచి రితేశ్ దేశ్ ముఖ్-జెనీలియా దంపతులు, మాధురీ దీక్షిత్ తదితరులు పాల్గొని సందడి చేశారు. అంతకుముందు తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, మెగాస్టార్ చిరంజీవితో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఇది ఫేకెస్ట్ ప్రభుత్వం..

(మొదటిపేజీ తరువాయి)



లాంటి వ్యక్తి అన్న కవిత సలీం ఫేక్ కనీసం ప్రజలను నవ్విస్తాడు.. కానీ రాహుల్ మా ప్రజలను ఏడిపిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం ఫేక్, ఫేకర్, ఫేకెస్ట్ ప్రభుత్వమని కవిత పేర్కొన్నారు. అందుకే ఇక నుంచి రాహుల్ గాంధీకి "రాహుల్ ఫేక్" అని నామకరణం చేస్తున్నాం అన్నారు కవిత. రైతు భరోసా చేయూత పింఛన్లు సహా చాలా రంగాలకు గతేడాది కేటాయించిన నిధులను అక్షరం మార్చకుండా అలాగే కొత్త బడ్జెట్లో పెట్టారన్నారు. ఈ ప్రభుత్వానికి విజన్ లేదని అందుకే రివిజన్ బడ్జెట్ అంటున్నామని తెలిపారు. ఏటా బీసీలకు 20 వేల కోట్లు కేటాయిస్తామన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఫేక్ చెప్పారని మాత్రం నాలుగు శాతం నిధులు కేటాయించి బీసీలను మోసం చేశారన్నారు. లక్షల కోట్ల అప్పులు తెస్తున్న రేవంత్ సర్కార్ ఆ డబ్బులను ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఇప్పటివరకు ప్రజలకు పైసా మేలు జరగలేదన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని స్కీమ్ ఈసారి కూడా పత్తా లేకుండా పోయిందన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు గతేడాదితో పోలిస్తే ఈసారి ఏడు వేల కోట్ల రూపాయల కోత పెట్టారన్నారు. కొత్త ఉద్యోగాల నియామకాలకు ఎటువంటి కేటాయింపులు లేవని, తెలంగాణ నిరుద్యోగంలో రైజింగ్ అంటూ కవిత వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల పైన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసుకుంటుందని మండిపడ్డారు. కేవలం 13 వేల ఉద్యోగాలను భర్తీ చేసి 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు కవిత.

(మొదటిపేజీ తరువాయి)

## రాష్ట్ర మొత్తం బడ్జెట్ 3,24,234 కోట్లు..

కొత్తగా రానున్న ఆర్థిక సంవత్సరంలో రెండు లక్షల మేర కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నారు. ఇక.. విద్యార్థుల కోసం బడ్జెట్ లో రెండు పథకాలను భట్టి ప్రకటించారు. వీటి అమలు పైనా స్పష్టత ఇచ్చారు. తెలంగాణ బడ్జెట్ 2026-27 లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కొత్త పథకాలను ప్రకటించారు. కొత్తగా రాష్ట్రంలోని అందరికీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు కు నిర్ణయించారు. దీని ద్వారా రాష్ట్రంలోని 1 కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా పథకం కింద భరోసా లభిస్తుంది. జూన్, 02, 2026 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ పథకానికి బడ్జెట్‌లో రూ.4 వేల కోట్ల మేర కేటాయింపు చూపించారు. అదే విధంగా కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, డిజిటల్ సదుపాయాలతో ప్రత్యేక రవాణా వ్యవస్థలను ఏర్పాటు చేసి అన్ని వనరులతో కూడిన తెలంగాణ పబ్లిక్ స్కూళ్లుగా మార్పు చేయాలని భావిస్తున్నట్లు భట్టి బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. ప్రీ ప్రైమరీ నుంచి 12 వ తరగతి వరకు 1500 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ కోర్సు చదువుతున్న విద్యార్థులకు ఇకపై నూతనంగా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించనున్నారు. అదే విధంగా జూన్ లో ప్రారంభం కానున్న కొత్త విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో రాష్ట్రంలో నూతనంగా బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అందించనున్నారు. ఈ బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రతి విద్యార్థికి వారానికి మూడు రోజులు పాలు, మిగతా మూడు రోజులు రాగి జావ అందిస్తారు. ఇక, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌లలో శిక్షణ పొందుతున్న ట్రైనీలకు ప్రతినెల రూ. 2 వేల స్కాలర్‌షిప్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ దాదాపు 23 లక్షల 51 వేల మందికి నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని అందించనున్నారు. ఉద్యోగుల భద్రత కోసం దేశంలోనే తొలిసారిగా సమగ్ర ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు భట్టి తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రమాదవశాత్తుమరణిస్తేరూ. 1.20 కోట్ల ప్రమాద బీమా వర్తించనుంది.

## ఇచ్చిన హామీలన్ని నెరవేర్చేదాకా.. కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీస్తాం

అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గన్‌పార్క్ నుంచి అసెంబ్లీకి ర్యాలీకి బయల్దేరి వచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఇంది రమ్మ రాజ్యమని గ్యారంటీ కార్డులు ఇచ్చి భద్రం చేసుకోమన్నారని గుర్తుచేశారు. ఇంతవరకు ఒక్క గ్యారంటీని నెరవేర్చిందని లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజల తరఫున వృద్ధులు, వితంతువుల తరఫున బడ్జెట్ ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. రూ.2500 మహాలక్ష్మీ నిధులు ఎప్పుడిస్తారని నిలదీస్తామని తెలిపారు. కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు నీటిమూటలయ్యాయని విమర్శించారు. బడ్జెట్‌లో రైతులకు, బీసీలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. సంక్రాంతి, ఉగాది గడిచినా రైతు భరోసా పడలేదని అన్నారు. ఉద్యోగాలపై బొంకుతున్న కాంగ్రెస్‌ను అసెంబ్లీలో నిలదీస్తామని తెలిపారు. హామీలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.

## ఇరాన్ వార్ ముగించేస్తాం..!

యుద్ధం తరహాలో సుదీర్ఘంగా సాగబోదని తేల్చిచెప్పే శారు. తమ ఇంధన మౌలిక సదుపాయాలపై మళ్లీ దాడి జరిగితే, గల్ఫ్ చమురు, గ్యాస్ సౌకర్యాలు పూర్తిగా నాశనమవుతాయని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ఇవాళ హెచ్చరికలు జారీ చేసింది. తమ దేశంలోని సౌత్ పార్స్ చమురు క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడికి ప్రతీకారంగా సౌదీ అరామ్ కో, యూఏఈ టెర్మినల్స్, ఖతార్‌లో మిగిలి ఉన్న ఎల్ఎన్‌జి ట్రైన్‌లతో సహా ప్రతి గల్ఫ్ ఇంధన ఆస్తినీ ఇప్పుడు ఇరాన్ లక్ష్యంగా చేసుకుంది. ఈ నేపథ్యంలో అమెరికా రక్షణ మంత్రి ప్రకటన వెలువడింది. నిన్న రాత్రి ఇజ్రాయెల్ తమ దేశంలోని సౌత్ పార్స్ చమురు క్షేత్రంపై జరిపిన దాడికి ప్రతిగా ఇవాళ గల్ఫ్ దేశాల్లో తీవ్రదాడులకు దిగుతున్న ఇరాన్‌ను ఎలా నియంత్రించాలో తెలియని పరిస్థితుల్లో ఉన్న అమెరికా..యుద్ధాన్ని త్వరలో ముగిస్తామని చేసిన ప్రకటన చర్చనీయాశంవుతోంది.

## మెడికల్ పీజీ సీట్ల భర్తీపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన యాజమాన్యాలు

న్యాయస్థానం దృష్టికి కాలేజీ యాజమాన్యాలు తీసుకువచ్చాయి. వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహా, జస్టిస్ అలోక్ అరాథే ధర్మాసనం దృష్టికి యాజమాన్యాల తరపు న్యాయవాదులు తీసుకువచ్చారు. కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని, కానీ... గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని యాజమాన్యాలు ప్రస్తావించాయి. గడువు పెంచాలని ఫిబ్రవరి 28వ తేదీకి ముందే జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేశాయి. యాజమాన్యాలు విజ్ఞప్తి చేసినా ఎలాంటి సమాధానం రాలేదని కోర్టుకు న్యాయవాదులు చెప్పారు. ఇదే పరిస్థితి తలెత్తితే కర్ణాటక, మహారాష్ట్రల్లో గడువు పెంచారని, కానీ తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు మాత్రం గడువు పెంచేందుకు నిరాకరించాయని న్యాయవాదులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను కోర్టు ముందు న్యాయవాదులు ఉంచారు. వైద్య విద్య కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ధర్మాసనం తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను ఆదేశించింది. ఎన్ఎంసీకి పిటిషన్ కాపీలు అందజేయాలని పిటిషనర్ తరపు న్యాయవాది సుప్రీంకోర్టుకి చెప్పారు. అయితే, ఈ కేసు పూర్తి స్థాయి విచారణ సోమవారం (23న) చేపడతామని జస్టిస్ పీఎస్ నర్సింహ ధర్మాసనం తెలిపింది.

## కేబినెట్‌లోకి విజయశాంతి

మంత్రివర్గంలోకి మరో డిప్యూటీ సీఎం ను బీసీ వర్గం నుంచి అవకాశం ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీగా ఉన్న విజయశాంతికి గతంలో ఇచ్చిన హామీ మేరకు మంత్రివర్గంలోకి తీసుకోవాలని డిసైడ్ అయినట్లు సమాచారం. అదే సమయంలో పీసీసీ చీఫ్ గా ఉన్న మహేష్ గౌడ్ ను కేబినెట్ లోకి తీసుకొని.. మరో బీసీ నేతను పీసీసీ చీఫ్ గా చేయాలనే ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. ఇక.. ఇద్దరి మంత్రులకు ఉద్వాసనతో పాటుగా కీలక శాఖల్లో మార్పులు ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం టీపీసీసీ చీఫ్ గా ఉన్న మహేష్ గౌడ్ ను డిప్యూటీ సీఎంగా బీసీ కోటాలో చేసే ప్రతిపాదన పైన చర్చ జరుగుతున్నట్లు సమాచారం. ప్రస్తుత కేబినెట్ లో ఎస్సీ వర్గం నుంచి భట్టివిక్రమార్క ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్నారు. దామోదర్ రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ మంత్రులుగా కొనసాగుతున్నారు. కాగా, బీసీల నుంచి పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ ఇప్పటికే మంత్రివర్గంలో ఉన్నారు. వీరికి అదనంగా మరొకరిని డిప్యూటీ సీఎంగా తీసుకుం టే బీసీలకు మరింత ప్రాధాన్యత ఇచ్చినట్టు అవుతుందని లెక్కలు వేస్తున్నారు. కాగా, మహేష్ గౌడ్‌కు డిప్యూటీ సీఎం హోదా కల్పిస్తే.. టీపీసీసీకి కొత్త చీఫ్‌గా ప్రస్తుతం ఉన్న బీసీ మంత్రుల్లో ఒకరిని ఎంపిక చేసే అవకాశం కనిపిస్తోంది.

## బాసర ట్రిబుల్ ఐటీ ఎదుట తేజస్విని కుటుంబ సభ్యుల ఆందోళన



బాసర : ఈనెల 16న హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందిన విద్యార్థిని తేజస్విని కుటుంబ సభ్యులు శుక్రవారం బాసర ట్రిబుల్ ఐటీ గేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. తమ బిడ్డకు లుకేమియా లేదని పేర్కొన్నారు. లుకేమియా ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని విద్యార్థిని తల్లిదండ్రులు వాపోయారు. కళాశాలకు వచ్చి వచ్చి గంటసేపైనా ఎవరూ స్పందించడం లేదని వారు ఆరోపించారు. తమకు ప్రభుత్వమే న్యాయం చేయాలని బైటాయించారు. సెక్యూరిటీ గార్డులతో కళాశాల గేటు ఎదుటే తమను ఆపివేశారని మండిపడ్డారు.

## పది పరీక్షలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం



హైదరాబాద్, మార్చి 20:పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తుతం.. దేశమంతా o2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు. తమది వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్‌అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లోసీఎం రేవంత్‌రెడ్డి ఈరోజు(శుక్రవారం) చిట్‌చాట్ చేశారు.

## ఈ-కార్ రేస్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తాం..



హైదరాబాద్, మార్చి 20: ఫార్ములా ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము తొందరపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదముందని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో న్యాయస్థానంలో ఊరట లభించలేదన్నారు. చక్రధర్ గౌడ్.. హరీశ్‌రావుపై పెట్టిన ఫోన్ ట్యాపింగ్, వేధింపుల కేసులో ఆయనకు రిలీఫ్ లభించిందని ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనను విచారణకు రమ్మని నోటీసులిస్తే హాజరవుతానని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణ పూర్తి కాకుండా చర్యలు తీసుకోలేమని అన్నారు. కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు.

## గ్యారంటీలపై ఓ ప్రణాళిక ఉంది



హైదరాబాద్, మార్చి 20: ఏ గ్యారంటీ ఎప్పుడు అమలు చేయాలో తమ దగ్గర ప్రణాళిక ఉందని సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తప్పులు తాము చేయలేమన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులను తీర్చేందుకే తామీ అప్పులు చేయాల్సి వచ్చిందని ప్రస్తావించారు. ఈ 26 నెలల్లో రూ.3.3 లక్షల కోట్లు కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల్నే తమ ప్రభుత్వం తీర్చిందని చెప్పుకొచ్చారు. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వక పోయినా రూ.44 వేల కోట్ల కాళేశ్వరంపై అప్పు తీర్చామన్నారు. హిల్ట్ టీడీఆర్ భూబదలాయింపులపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఏ విచారణ కోరినా చేపట్టేందుకు సిద్ధమని స్పష్టం చేశారు సీఎం.

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత..



184 చిన్న ప్లాస్టిక్ డబ్బాల్లో ఈ ఆయిల్‌ను నింపి సిద్ధంగా ఉంచారు. మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ. 4.5 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. మాదాపూర్ పోలీసులు నిందితుడిపై ఎన్డీపీఎస్ చట్టం (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్స్ చట్టం) కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి..?, వీటిని ఎవరికి విక్రయించేందుకు ప్లాన్ చేశారు..?, ఈ ముఠాలో ఇంకా ఎవరెవరు ఉన్నారు? అనే కోణంలో పోలీసులు సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు.

# ఇరాన్‌తో యుద్ధంలో యూఎస్‌కు నష్టం

- **16 యుద్ధ విమానాలు కోల్పోయిన అమెరికా**

**బలగం టీవీ, హైదరాబాద్**

పది రీపర్ డ్రోన్లు కూల్చివేత ఇరాన్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు వైమానిక నష్టం గణనీయంగా నమోదైనట్టు బ్లూమ్‌బర్గ్ నివేదిక పేర్కొంది. అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న యుద్ధంలో అమెరికా కనీసం 16 యుద్ధ విమానాలను కోల్పోయిందని వివరించింది. వీటిలో పది ఎంక్యూ–9 రీపర్ డ్రోన్లు కూల్చివేయబడ్డాయని పేర్కొంది. మిగిలిన నష్టాల్లో కొన్ని ప్రమాదాల వల్ల జరిగాయి. ముఖ్యంగా కువైట్‌లో మూడు ఎఫ్–15 ఫైటర్ జెట్లు 'ఫ్రెండ్లీ ఫైర్' వల్ల కూలిపోయాయి. అలాగే, ఒక కెసి–135 రీఫ్యూయలింగ్ ట్యాంకర్ గగనతలంలో జరిగిన ఆపరేషన్‌లో కుప్పకూలి, అందులో ఉన్న ఆరుగురు సిబ్బంది మృతి చెందిన విషయం విదితమే. ఇక సౌదీ అరేబియాలోని ఒక ఎయిర్‌బేస్‌పై ఇరాన్ క్షిపణి దాడి కారణంగా మరో ఐదు కెసి–135 విమానాలు దెబ్బతిన్నాయి. జోర్డాన్‌లోని ఒక ఎయిర్‌ఫీల్డ్‌పై జరిగిన బాలిస్టిక్ క్షిపణి దాడిలో మరో డ్రోన్ నేల పైనే ధ్వంసమైంది. అమెరికా యుద్ధ వ్యూహంలో డ్రోన్ల వినియోగం ఎక్కువగా ఉండటం, ఇవి తక్కువ ఖర్చుతో ఉండడం వల్ల అధిక ప్రమాద ప్రాంతాల్లో ఉపయోగిస్తారు. అందుకే డ్రోన్ల నష్టం ఎక్కువగా కనిపిస్తోందని విశ్లేషకులు చెప్తున్నారు. యుద్ధ ప్రారంభదశలోనే అమెరికా విపరీతంగా వైమానిక దాడులు నిర్వహించడం వల్ల ఈ నష్టాలు పెరిగాయని నిపుణులు వివరిస్తున్నారు. ఇది గల్ఫ్ యుద్ధం ప్రారంభదశ కంటే కూడా ఎక్కువ స్థాయిలో ఉందని విశ్లేషకులు పేర్కొన్నారు. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడంలో అమెరికా ఇంకా విజయవంతం కాలేకపోయింది. ఇటీవల ఒక ఎఫ్–35 ఫైటర్ జెట్‌పై ఇరాన్ కాల్పులు జరపడంతో అది అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం అమెరికా పాక్షిక వైమానిక ఆధిపత్యం మాత్రమే సాధించిందని విశ్లేషకులు చెప్తున్నారు. మొత్తంగా చూస్తే.. ఈ యుద్ధం అమెరికాకు ఊహించిన దానికంటే ఎక్కువ సవాళ్లను తీసుకొచ్చిందని అంటున్నారు. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థ ఇంకా బలంగా ఉండటం, ప్రమాదాలు పెరగడం వల్ల యుద్ధ పరిస్థితి సంక్లిష్టంగా మారిందని చెప్తున్నారు.

## చేవెళ్లలో భూ ప్రకంపనలు

**బలగం టీవీ, హైదరాబాద్**

రంగారెడ్డి జిల్లా చేవేళ్ల పట్టణం, పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం ఒక్కసారిగా భూమి కంపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భారీ శబ్దంతో కూడిన ఈ ప్రకంపనల ధాటికి ప్రజలు ఏం జరుగుతుందో అనే భయంతో ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. శుక్రవారం ఉదయం 9:30 గంటల సమయంలో అకస్మాత్తుగా గట్టిగా శబ్దం వినిపించిందని, కొన్ని క్షణాల పాటు భూమి స్వల్పంగా కంపించినట్టు అనిపించిందని స్థానికులు తెలిపారు. భూ ప్రకంపనల ధాటికి ఇంట్లో వస్తువులు కదలడం, పాత్రలు శబ్దం చేయడంతో ప్రజలు ఆందోళనతో వీధుల్లోకి వచ్చారు. మరోవైపు ఈ ఘటనపై సమాచారం అందుకున్న అధికా రులు ఆరా తీస్తున్నారు. ఇది భూకంపమా.. లేక సమీపం లోని క్వారీల్లో జరిగిన పేలుళ్ల వల్ల వచ్చిన ప్రకంపనలా అనే కోణంలో అధికారులు విచారణ జరుపుతున్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆశావర్కర్ల ధర్నా

- **ఫిక్స్‌డ్ వేతనం, పెండింగ్ పారితోషికాల చెల్లింపుకు డిమాండ్**

**బలగం టీవీ, హైదరాబాద్**

తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లాలోని అనేక ప్రాంతాల నుంచి ఆశావర్కర్లు ఉదయం క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకుని గేటు లోపలికి ప్రవేశించి కార్యాలయం ఆవరణలో బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లు తమ డిమాండ్లకు మద్దతుగా నినాదాలు చేశారు. అనంతరం జిల్లా నాయకులు మాట్లాడుతూ ఆశావర్కర్లకు నెలకు రూ.18,000 ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని కోరారు. ఇతర సమస్యల పరిష్కారం కోసం నేషనల్ హెల్త్ మిషన్ (ఎనహెచ్ఎం)కు సరిపడా నిధులు కేటాయించాలని తెలిపారు. జనవరి, ఫిబ్రవరి నెలల పారితోషికాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్యారెంటీ ఫిక్స్‌డ్ వేతనం ఇప్పటికీ అమలు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1,500 అదనపు పారితోషికాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు.

ధర్నా స్థలానికి చేరుకున్న ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐలు మహేష్, సతీష్, పోలీస్ సిబ్బంది ఆశావర్కర్లను ధర్నా విరమించాలని కోరారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అసెంబ్లీ సమావేశాల్లో ఉండగా ఓఎస్‌డీతో ఫోన్ ద్వారా మాట్లాడిన అనంతరం సీఐ ఆశావర్కర్లకు నచ్చజెప్పి ధర్నా విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు ఆత్మకూరి లత, జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు మమత, సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు ఇదునూరి సులోచన, జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, ఆశావర్కర్ల జిల్లా కార్యదర్శి రాయికంటి దివ్య, జిల్లా సహాయకురాలు మామిడిపల్లి జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రేమలతతో పాటు యశోద, పద్మ, లక్ష్మి, లత, స్వప్న తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## పార్క్ చేసిన కారులో అగ్నిప్రమాదం

**బలగం టీవీ, హైదరాబాద్**

శుక్రవారం జింఖాన మైదానం సమీపంలో పార్క్ చేసి ఉన్న ఓ కారులో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో కారులోని ఇంజిన్ భాగం పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే మంటలు చెలరేగిన సమయంలో కారులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అధికారులు తెలిపారు. కారు యజమాని ఎవరు? అగ్నిప్రమాదానికి గల కారణాలు ఏమిటి? అనే విషయాలపై పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు దర్యాప్తు చేపట్టారు.



## గోదావరిలో విషాదం... స్నానానికి దిగిన ఐదుగురు గల్లంతు

**ముగ్గురి మృతదేహాలు లభ్యం -- ఇద్దరి కోసం గాలింపు కొనసాగింపులిలి**

**బలగం టీవీ, హైదరాబాద్**

దైవ దర్శనానికి వచ్చిన స్నేహితులు గోదావరి నదిలో స్నానం చేసేందుకు దిగగా ఐదుగురు గల్లంతైన విషాద ఘటన భద్రాచలం సమీపంలో చోటుచేసుకుంది. ఇందులో ముగ్గురి మృతదేహాలు లభించగా, మరో ఇద్దరి ఆచూకీ కోసం అధికారులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

పోలీసుల కథనం ప్రకారం, అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్న చిత్తూరు జిల్లా మదనపల్లికి చెందిన పాశం సతీశ్‌కుమార్, కృష్ణా జిల్లా ఉయ్యూరుకు చెందిన తేజజ్ఞసాయి, కలిదిండికి చెందిన చండూరి దీపక్, విజయనగరానికి చెందిన గడ్డం హర్షవర్ధన్, కేఎల్‌యూలో చదువుతున్న ఉయ్యూరు వాసి దగ్గుపాటి నవదీప్(19), భద్రాచలానికి చెందిన చారుగుళ్ల శ్రీకర్(21), పొడిచేటి అభిరామ్(19) స్నేహితులు. వీరంతా గురువారం భద్రాచలానికి చేరుకుని సీతారామచంద్రస్వామిని దర్శించుకుని దేవస్థానం కాటేజీలో బస చేశారు. శుక్రవారం ఉదయం ఫొటో షుట్ కోసం కొల్లుగూడెం ఇసుక ర్యాంపు వద్దకు వెళ్లిన వారు గోదావరిలో నీళ్లు తక్కువగా ఉండటంతో మూడు కిలోమీటర్ల మేర ఇసుకలో నడుచుకుంటూ లోతైన ప్రాంతానికి చేరుకున్నారు. ఫొటోలు దిగిన అనంతరం చండూరి దీపక్ మినహా మిగతా ఆరుగురు స్నానం చేసేందుకు నదిలోకి దిగారు. లోతైన ప్రాంతంలో తొలుత తేజజ్ఞసాయి గల్లంతయ్యాడు. అతడిని కాపాడే ప్రయత్నంలో చారుగుళ్ల శ్రీకర్, దగ్గుపాటి నవదీప్, పొడిచేటి అభిరామ్, పాశం సతీశ్‌కుమార్, గడ్డం హర్షవర్ధన్ కూడా నీటిలో చిక్కుకున్నారు. హర్షవర్ధన్‌కు ఈత రావడంతో ఒడ్డుకు చేరుకోగా, మిగిలిన ఐదుగురు గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది, గజ ఈతగాళ్లు గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం వరకు శ్రీకర్, అభిరామ్, నవదీప్ మృతదేహాలు లభ్యమైనట్లు అధికారులు తెలిపారు. మిగతా ఇద్దరి కోసం శోధన కొనసాగుతోంది.

# జీహెచ్ఎంసీకి కేటాయింపులు తక్కువే




**బలగం టీవీ, హైదరాబాద్**

శాసనసభలో శుక్రవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో జీహెచ్ఎంసీ, వాటర్‌బోర్డుతోపాటు హైడ్రాకు నిరాశ మిగిలింది. జీహెచ్ఎంసీని విభజిస్తూ మూడు కార్పొరేషన్ల ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్‌గా పేరు మార్చినా, ఆ మేరకు నిధుల పెంపు కనిపించలేదు. జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో కొనసాగుతున్న జీహెచ్ఎంసీలోకి తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని 27 పట్టణ స్థానిక సంస్థలను విలీనం చేస్తూ మూడు కార్పొరేషన్లుగా విభజించిన విషయం తెలిసిందే. 2 వేల 53 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 30 సర్కిళ్ల నుంచి 60కి, ఆరు జోన్ల నుంచి పన్నెండు జోన్లకు, అలాగే 150 మున్సిపల్ వార్డులను 300 వార్డులుగా పునర్విభజించారు. జీహెచ్ఎంసీ తరహాలోనే వాటర్‌బోర్డును, హైడ్రాను విస్తరించారు. వేగంగా విస్తరిస్తున్న పట్టణ అవసరాలతోపాటు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు భారీగా నిధులు అవసరమున్నారు. ముఖ్యంగా ట్రై కార్పొరేషన్లలో చేపట్టిన కార్యక్రమాలు, కార్పొరేషన్ల అమలు, రవాణా వ్యవస్థను మెరుగు పరిచడం, ఫ్లైఓవర్లు, ఆర్.ఓ.బిలు, రోడ్ల విస్తరణ పనులతోపాటు ప్రధాన ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు భారీ బడ్జెట్ అవసరముంది. మూడు కార్పొరేషన్లకు ఈ ఆర్థిక సంవత్సరం (2026–27)కు సంబంధించి సర్కారు దాదాపు రూ. 10వేల కోట్ల కేటాయిస్తుందని అధికారులు అంచనా వేశారు. అయితే గతేడాదితో పోల్చితే పెద్దగా నిధుల పెంపు కనిపించలేదు.

హైదరాబాద్ నగర విస్తరణ జరిగినప్పటికీ, 2026–27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ కేటాయింపులు మాత్రం గత ఏడాదితో పోలిస్తే పెద్దగా మార్పులు లేకుండా కొనసాగడం గమనార్హం. ప్రభుత్వం నగర పరిమితులను ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించి, కోర్ అర్బన్ రీజియన్‌గా పేరు మార్చినా, ఆ మేరకు నిధుల పెంపు కనిపించలేదు. మొత్తం క్యూర్ ప్రాంతానికి సుమారు రూ.9,740 కోట్ల బడ్జెట్ కేటాయించగా, ఇందులో ప్రధానంగా కొన్ని పెద్ద ప్రాజెక్టులకే అధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఈ బడ్జెట్‌లో ముఖ్యంగా హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్ సిటీ) ప్రాజెక్ట్‌కు రూ.2,654 కోట్లు కేటాయింపులు జరిపింది. రహదారుల విస్తరణ, ఫ్లైవంతెనలు, అండర్‌పాస్‌లు, స్టీల్ బ్రిడ్జీలు, వరద నాలాల అభివద్ధి వంటి పనులకు ఈ నిధులు వినియోగించనున్నారు.

**హైడ్రాకు తగ్గిన కేటాయింపులు**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా)కి సైతం నిధుల కేటాయింపులు తగ్గించారు. అనతికాలంలోనే అంచనాలకు మించి పేరుప్రతిష్టలు సంపాదించిన హైడ్రాకు దాదాపు రూ.200కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. అయితే బడ్జెట్‌లో రూ.120 కోట్ల నుంచి రూ.101.49 కోట్లకు తగ్గించడం గమనార్హం. ముఖ్యంగా పథకాల అమలు కోసం ఇచ్చే నిధులను రూ.100 కోట్ల నుంచి రూ.50 కోట్లకు సగానికి తగ్గించారు.

నీటి సరఫరా రంగంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు(హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి) కోసం రూ.3,005 కోట్ల రుణాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దాంతోపాటే 20 లీటర్ల ఉచిత నీటి పథకానికి రూ.300 కోట్లు యథాతథంగా కేటాయించారు. నగర విస్తీర్ణం పెరిగినా, బడ్జెట్ కేటాయింపులు మాత్రం పాత జీహెచ్ఎంసీ స్థాయిల్లోనే కొనసాగినట్లు కనిపిస్తోంది. ఒకవైపు మౌలిక సదుపాయాల అభివద్ధికి పెద్ద ప్రాజెక్టులపై దష్టి పెట్టిన ప్రభుత్వం, మరోవైపు కొన్ని కీలక సంస్థల నిధులను తగ్గించడం వల్ల ఈ బడ్జెట్ మిశ్రమ ధోరణిగా నిలిచింది. నగరాభివద్ధి వేగం పెరగాలంటే భవిష్యత్తులో మరింత సమతుల్య కేటాయింపులు అవసరమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 23 నుంచి అమలులోకి 'వాహన్ పోర్టల్'

**బలగం టీవీ, హైదరాబాద్**

రాష్ట్ర రవాణా శాఖ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, మెరుగైన, పారదర్శకమైన సేవలను అందించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 'వాహన్ పోర్టల్'ను ప్రారంభించనున్నట్టు రవాణా శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈనెల 23న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పోర్టల్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు.

ఈ కొత్త పోర్టల్ ద్వారా వాహనాలకు సంబంధించిన సమగ్ర సమాచారం దేశవ్యాప్తంగా ఒకే చోట లభ్యమవుతుంది. ఈ పోర్టల్‌తో తెలంగాణ రవాణా శాఖ అనుసంధానం కావడం వల్ల, రాష్ట్రంలోని వాహనాల వివరాలన్నీ జాతీయ డేటాబేస్‌లోకి చేరుతాయి. దీనివల్ల రవాణా శాఖ సేవలు మరింత వేగవంతం కావడమే కాకుండా, పారదర్శకత పెరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.

**వాహనదారులకు ఊరట**

ఈ సందర్భంగా వాహనదారులకు ప్రభుత్వం మరో శుభవార్తను అందించింది. ఇప్పటివరకు సెకండ్ హ్యాండ్ వెహికల్స్ రిజిస్ట్రేషన్లపై విధిస్తున్న అదనపు 2శాతం జీవితకాలపు పన్నును ప్రభుత్వం రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ నిర్ణయం ఈనెల 23 నుంచే అమల్లోకి రానుంది. ఈ నిర్ణయం వాహన కొనుగోలుదారులకు పెద్ద ఎత్తున ఆర్థిక భారాన్ని తగ్గించనుంది. ప్రజా సౌలభ్యం కోసం తీసుకుంటున్న ఈ నిర్ణయాలు రవాణా శాఖ సేవలను మరింత సులభతరం చేయడమే కాకుండా, సామాన్యులకు ఎంతో మేలు చేకూరుస్తాయని రవాణా శాఖ వర్గాలు తెలిపాయి.

# లగ్జరీ జల్సాల కోసం చోరీలు...

- **ఐదుగురు విద్యార్థుల ముఠా అరెస్ట్**
- **కళ్లలో కారం కొట్టి చైన్ స్నాచింగ్**
- **పోలీసులకు షాక్**

**బలగం టీవీ, కరీంనగర్**




కరీంనగర్, శుక్రవారం: ఆడంబర జీవనశైలికి అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు యువకుల ముఠాను కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరంతా కళాశాల విద్యార్థులేనని దర్యాప్తులో బయటపడటంతో పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. లగ్జరీ జీవితం గడపాలనే ఆశతో నేరాలకు పాల్పడుతున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

పోలీసుల వివరాల ప్రకారం, నిందితులు పక్కా ప్రణాళికతో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. సాధారణంగా ఆకస్మికంగా దాడి చేయకుండా ముందుగానే టార్గెట్ వ్యక్తిని గుర్తించి రెక్కీ నిర్వహిస్తున్నారు. అనంతరం అద్దె కారులో వెళ్లి బాధితుల కళ్లలో కారంపొడి చల్లి, మెడలో ఉన్న బంగారు ఆభరణాలను లాక్కెళ్లడం వీరి విధానంగా గుర్తించారు.

గన్నేరువరం మండలం గుండ్లపల్లికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు తమ్మనవేని కొమురయ్య క్లినిక్ మూసివేసి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా తిమ్మాపూరు మండలం నేదునూరు శివారులో ఈ యువకులు అడ్డగించారు. అతని కళ్లలో కారంపొడి చల్లి మెడలో ఉన్న సుమారు 10 తులాల బంగారు గొలుసును లాక్కెళ్లారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

దర్యాప్తులో వీరంతా 19 నుంచి 20 ఏళ్లలోపు విద్యార్థులేనని తెలిసింది. ఖరీదైన గాడ్జెట్లు కొనడం, అద్దె కార్లలో తిరగడం, పబ్‌లు, పార్టీలకు అలవాటు పడటంతో డబ్బుల కోసం ఈ నేరాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. తల్లిదండ్రులు, గురువుల పర్యవేక్షణ లోపం కూడా దీనికి కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేక కౌన్సెలింగ్ అందిస్తామని చెప్పారు. ఇప్పటికే ఎనిమిది నెలలుగా జిల్లాలోని దాదాపు 55 హాస్టళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించిన వెంటనే తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యాలు అప్రమత్తం కావాలని సూచించారు. అవసరమైతే పోలీసులను సంప్రదించాలని, తాము కౌన్సెలింగ్ ద్వారా వారిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## చిరుత దాడి అనుమానం... కుక్క మృతి

**పశువుల కాపలా కోసం వదిలిన పెంపుడు కుక్కపై దాడి**

**బలగం టీవీ, హైదరాబాద్**

రుద్రంగి మండలం,పరిధిలోని శివారు గోరిల్లాల ప్రాంతంలో చిరుత దాడి చేశిందని అనుమానిస్తున్న ఘటనలో ఓ పెంపుడు కుక్క మృతిచెందింది. రైతు నగారం బొర్రయ్య తన వ్యవసాయ పొలంలోని పశువుల కాపలాకు మంగళవారం రాత్రి పశువుల షెడ్డు వద్ద పెంపుడు కుక్కను వదిలివెళ్లాడు. బుధవారం ఉదయం పొలానికి వెళ్లి చూడగా కుక్క మృతదేహం కనిపించడంతో షాక్‌కు గురయ్యాడు. చిరుత దాడి చేసి ఉండొచ్చని అనుమానించిన రైతు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాడు. ఘటనాస్థలానికి చేరుకున్న అధికారులు పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనతో స్థానిక రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ విఫలం



**మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి**

**బలగం టీవీ, హైదరాబాద్**

తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 వార్షిక బడ్జెట్‌పై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ బడ్జెట్ ప్రజలందరినీ వంచించేలా ఉందని, అంకెల గారడీతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు కావస్తున్నా ఆ పథకం అమలుపై స్పష్టత లేదని అన్నారు. ఇది మహిళలను నిరాశకు గురిచేయడమేనని ప్రశ్నించారు. రైతు భరోసా పథకంపైనా ప్రభుత్వం మాట తప్పిందని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ప్రకటించి అమలు చేయకపోవడం విశ్వాసఘాతుకమని ఆరోపించారు. కనీసం గతంలో ఇచ్చిన రూ.12 వేలు ఎప్పుడు చెల్లిస్తారో కూడా బడ్జెట్‌లో స్పష్టత లేదని ధ్వజమెత్తారు. రైతులకు ఇచ్చిన హామీలు ఉత్తమా టలుగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు, వికలాంగుల పెన్షన్ల పెంపుపై కూడా ప్రభుత్వం మౌనం వహిస్తోందని ఆయన విమర్శించారు. వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు. నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేవని పేర్కొన్నారు.

ఈ బడ్జెట్ ప్రజల అభివృద్ధికి ఉపయోగపడేదిగా లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే రూపొందించిందని జగదీశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పక్కదారి పట్టించేందుకు అంకెలతో మాయ చేస్తున్నారని విమర్శించారు.




## ఇండస్ట్రియల్ డీజిల్ ధరలకు భారీ షాక్

**లీటరుకు రూ.22 పెంపు -- అంతర్జాతీయ ఉద్రిక్తతల ప్రభావం**

**బలగం టీవీ, హైదరాబాద్**

అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావంతో దేశీయ ఇంధన ధరలు భారీగా పెరిగాయి. ఇరాన్, ఇజ్రాయెల్--అమెరికా మధ్య యుద్ధ వాతావరణం కారణంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో చమురు మార్కెటింగ్ కంపెనీలు ఇండస్ట్రియల్ డీజిల్ ధరలను గణనీయంగా సవరించాయి.

తాజా నిర్ణయంతో పరిశ్రమల్లో వినియోగించే బల్క్ డీజిల్ (ఇండస్ట్రియల్ డీజిల్) ధరను లీటరుకు రూ.22.03 పెంచారు. శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చిన ఈ పెంపుతో లీటరు ధర రూ.87.57 నుంచి రూ.109.59కి చేరింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) కూడా తన ధరలను సవరించినట్లు వెల్లడించింది. సాధారణ వాహనాల్లో కాకుండా ఫ్యాక్టరీలు, షాపింగ్ మాల్స్, నిర్మాణ రంగంలోని భారీ యంత్రాలు, జనరేటర్లలో ఈ ఇండస్ట్రియల్ డీజిల్ వినియోగిస్తారు. దీంతో పరిశ్రమల ఉత్పత్తి వ్యయం గణనీయంగా పెరిగే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. ఈ భారం పరోక్షంగా రవాణా రంగం, వ్యాపార కార్యకలాపాలపై పడుతూ చివరకు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో స్పీడ్, పవర్ వంటి ప్రీమియం పెట్రోల్ రకాల ధరలను కూడా లీటరుకు రూ.2.09 మేర పెంచినట్లు సమాచారం. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో ముడి చమురు ధరలు మరింత పెరిగే అవకాశం ఉండటంతో దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడవచ్చని అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

# యాసంగి ధాన్యం సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు..



- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు..
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
జిల్లాలో యాసంగి సీజన్ ధాన్యం సేకరణను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారుయాసంగి సీజన్ (2025-26) ధాన్యం సేకరణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ధాన్యం సేకరణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గన్ని సంచుల లభ్యతపై చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో 4,00,000 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచవేశారని, దాదాపు 2,70,000 నుంచి 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఐకేపీ 159, పీఏసీ ఎస్ 73, డీసీఎంఎస్ 1, మెప్మా ఆధ్వర్యంలో 7 మొత్తం 240 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. టార్పాలిన్లు 5,839, తేమ యంత్రాలు 507, ఎలక్ట్రానిక్ వేయింగ్ స్కేల్స్ 700, ప్యాడీ క్లీనర్లు 606, డిజిటల్ గ్రైన్ క్యాలివర్స్ 270, హస్క్ రిమూవర్ 270, డ్రైయర్లు 2 అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు త్వరలో పంపిణీ చేస్తామని అన్నారు. వరి కోతలకు అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు, నీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర, రైతులకు సూచనలు చేసే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల పంట కోతలకు అనుగుణంగా టోకెన్లు ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తరలించేలా అవగాహన కల్పించాలని సూచించారు. అకాల వర్షాల వివరాలు ఈ సారి వాతావరణ శాఖ నుంచి ఎప్పటికప్పుడు ఇస్తామని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్ మిల్లర్లు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు వివరాలు ఆన్లైన్ చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని సహకరించాలని, లారీల కాంట్రాక్టర్లు తాము అగ్రిమెంట్ ప్రకారం వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని, రవాణా శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

రైస్ మిల్లర్లు సీఎంఆర్ గడువులోగా అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యానికి బ్యాంక్ గ్యారంటీలు అందించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యం దించుకునేందుకు హమాలీలను నియమించాలని, ఎక్కడా ఇబ్బంది లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. రైస్ మిల్లర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీసీఎస్ఓ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, డీఆర్డీఓ గీత, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, వ్యవసాయ, మెప్మా అధికారులు, పీఏసీఎస్ బాధ్యులు, లారీ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలి..

- మండేపల్లి గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ..
- కలెక్టర్ గరిమ అగ్రవాల్



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
విద్యార్థులు నిత్యం శ్రద్ధగా చదవాలని, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలడకళాశాలలో కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది హాజరు రిజిస్టర్, కిచెన్, స్టోర్ రూం పరిశీలించారు. స్టోర్ రూమ్ లో సరుకుల నాణ్యత తనిఖీ చేశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఆహార పదార్థాలను పరిశీలించారు. హాస్టల్ ఆవరణలో పలు అభివృద్ధి పనుల పురోగతి పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులను పరీక్షల మధ్య విరామ సమయం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శ్రద్ధగా అన్ని పాఠ్యాంశాలు మరోసారి చదవాలని, సమాధానాలు రాయాలని సూచించారు. మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్ట్ లలో పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.

# SECLలో 1,600 అప్రెంటిస్ పోస్టులు

- మార్చి 31 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుకు అవకాశం

**బలగం టీవి, హైదరాబాద్**
సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, డిప్లొమా అభ్యర్థుల కోసం మొత్తం 1,600 అప్రెంటిస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 31 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌లకు నెలకు రూ.9,000, డిప్లొమా అప్రెంటిస్‌లకు రూ.8,000 స్టైపెండ్ అందజేయనున్నారు. ఎంపిక పూర్తిగా విద్యా అర్హతల్లో సాధించిన మార్కుల ఆధారంగా మెరిట్ జాబితా ద్వారా జరుగుతుంది. అభ్యర్థులు ముందుగా నేషనల్ అప్రెంటిస్ ట్రైనింగ్ స్కీమ్ (చీూఎ) పోర్టల్‌లో నమోదు చేసుకుని, అనంతరం రాజుజూ అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది.



# కోతుల బెడదకు వినూత్న పరిష్కారం..

- చింపాంజీ వేషంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యుడు.

**బలగం టీవీ, గంభీరావుపేట:**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్లపై దాడులు చేయడం, ఆహారం అపహరించడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి.

ఈ సమస్యకు వినూత్న పరిష్కారం కనుగొనే క్రమంలో ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యుడు చిలుక ప్రశాంత్ కలిసి చింపాంజీ వేషధారణలో శుక్రవారం గ్రామంలోని పలు వార్డుల్లో ప్రదర్శన నిర్వహించారు. వారి వేషధారణను చూసిన కోతులు భయంతో ఒక చోటు నుండి మరొక చోటుకు పరుగులు తీయడం గమనార్హం. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని 16 వార్డులలో సమష్టిగా ఇదే విధానాన్ని అమలు చేస్తే కోతుల సమస్యను కొంత మేర తగ్గించవచ్చని తెలిపారు. ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామస్థులు ఈ వినూత్న ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ, కోతుల బెడద

# మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి..



- డీఎంహెచ్వో రజిత

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పుచ్చపెల్లి సుందరయ్య నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా డిఎంహెచ్వో రజిత మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, స్త్రీలకు సంబంధిత వైద్య సేవలను విస్తృతంగా అందించాలని సూచించారు. శిబిరంలో నేత్ర, దంత, ఎముకల మరియు జనరల్ ఫిజీషియన్ సేవలు అందించడంతో పాటు రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మొత్తం 263 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించి మందులు పంపిణీ చేసినట్లు పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాహితీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనితతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## వేములవాడ భీమేశ్వర ఆలయంలో ఘనంగా ఉగాది పంచాంగ శ్రవణం..

**బలగం టీవీ, వేములవాడ:**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ ప్రాంగణంలో ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఆలయ ఉప ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్ నిర్వహించగా, ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో రమాదేవి సమక్షంలో పండితులు, అర్చకులకు సన్మాన కార్యక్రమం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ కి స్వామివారి శేష వస్త్రం కప్పి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, వేద పండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిరిసిల్లలో బీజేపీ ధర్నా.. కాంగ్రెస్ హామీల అమలుపై ఆగ్రహం..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
సిరిసిల్ల పట్టణ కలెక్టరేట్ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి నేతృత్వం వహించారు. రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి హామీల అమలు అంశం వేడెక్కుతున్న నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. రెండున్నర సంవత్సరాలు గడిచినా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు ప్రధాన హామీలు, అలాగే వందల సంఖ్యలో ఇచ్చిన వాగ్దానాలు ఇంకా అమలు కాలేదని ఆరోపించారు.

విద్యార్థులకు ఇవ్వాల్సిన విద్యార్థి భృతి, నిరుద్యోగులకు హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి ఇప్పటికీ అందలేదని, జాబ్ క్యాలెండర్ విడుదలలో కూడా ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రైతుల పరిస్థితి కూడా దయనీయంగా మారిందని, రైతు భరోసా' వంటి పథకాలు ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుకు వస్తున్నాయని విమర్శించారు. మహిళలకు ప్రకటించిన కల్యాణ లక్ష్మీ, తులం బంగారం వంటి పథకాల అమలు ఎక్కడుందో ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రతినిధులు సమర్పించాలని బీజేపీ నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వం హామీలు నెరవేర్చే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం



చేస్తామని హెచ్చరించారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటం



# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉపాధి స్థితిగతులపై సర్వే..

- మూడు నెలల పాటు కుటుంబాలపై ప్రత్యేక సర్వే

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి గాను గ్రామాల్లో ప్రజల ఉపాధి పరిస్థితులను అంచనా వేయడానికి పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ను రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండలంలోని స్తంభంపల్లి, గుండన్నపల్లె గ్రామాల్లో నిర్వహించారు. ఈ సర్వేను కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు.

ఈ సందర్భంగా గుర్రం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గ్రామాలు, పట్టణాలను ఎంపిక చేసి ప్రజల ఉపాధి స్థితిగతులపై సమగ్రంగా వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. మొదట సాధారణ కుటుంబ వివరాలు నమోదు చేసి, అనంతరం ట్యాబ్ సాయంతో కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు ప్రతి నెలా సర్వే నిర్వహించి వివరాలను నమోదు చేస్తామని అన్నారు .సర్వేలో భాగంగా కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల సంఖ్య, వారి విద్యార్హతలు, చదువు మానేసిన పరిస్థితులు, ఉన్నత విద్య, వృత్తి విద్య కోర్సులు, ఉద్యోగం లేదా స్వయం ఉపాధి వివరాలు నమోదు చేస్తున్నారని అన్నారు.అలాగే రోజువారీ కూలీల పనితీరు, వారంలో చేసిన పని గంటలు, పొందిన వేతనం,మహిళలు స్వయం ఉపాధిలో ఉంటే వారి ఆదాయ వివరాలను ప్రత్యేకంగా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి ఎంపీడీవో జయశీల, పంచాయతీ కార్యదర్శులు మౌనిక, ఎండి జాఫర్ హైమద్, గ్రామ సర్పంచులు బొంగాని అశోక్ గౌడ్, కొప్పుల లావణ్య నగేష్, ఉప సర్పంచ్ చంద్రగిరి అశోక్, చిలువేరి కిషన్అం,గన్‌వాడీ టీచర్లు అక్కనపల్లి నీలమ్మ, అక్కనపల్లి భాగ్య, నంది భారతి, ఆశ వర్కర్లు ఎర్ర చంద్రకళ, నంది హిమబిందు, కారోబార్ అక్కనపల్లి లక్ష్మయ్య మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతినగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వెంటనే పేదలకు పంపిణీ చేయాలి..




**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముశం రమేష్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
శాంతినగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పాడైపోతుండటంపై సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం అమృత లాల్ శుక్ల కార్మిక భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఇళ్లు నిర్మించి నాలుగు సంవత్సరాలు పూర్తయ్యాయని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 106 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ, రెండు సంవత్సరాల పాటు పంపిణీ చేయకుండా కాలయాపన చేసిందని ఆరోపించారు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు దాటినా, ఇప్పటికీ ఈ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడం విచారకరమన్నారు. ఈ నిర్లక్ష్యం కారణంగా ఇళ్లు పాడైపోయి, అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయని తెలిపారు. గతంలో నిర్వహించిన సర్వేల్లో సిరిసిల్ల పట్టణంలో 1000 మందికి పైగా ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారని గుర్తించారని, వారికి ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రతి నిరుపేదకు ఏడాదిలోపు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పినా, ఇప్పటివరకు ఒక్కరికి కూడా అందించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి శాంతినగర్‌తో పాటు మండేపెల్లి, పెద్దూరు ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అన్ని ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఇల్లు లేని నిరుపేదలందరూ ఇందిరమ్మ ఇళ్ల కోసం జరిగే పోరాటంలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, పార్టీ నాయకులు ఎలిగేటి రాజశేఖర్ పాల్గొన్నారు.

## జనగణ విధుల్లో సీనియార్టీకి ప్రాధాన్యం ఇవ్వాలి: పీఆర్‌టీయూ

**బలగం టీవీ, వేములవాడ**
వేసవి సెలవుల్లో చేపట్టనున్న జనగణ విధుల్లో ఉపాధ్యాయుల సీనియార్టీని పరిగణలోకి తీసుకోవాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చిప్ప యాదగిరి కోరారు. ఈ మేరకు శుక్రవారం వేములవాడ తహసీల్దార్ జయంత్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. జనగణ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లుగా ఉపాధ్యాయులను విధుల్లోకి తీసుకునే సమయంలో సీనియార్టీకి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన తెలిపారు. అలాగే వేములవాడ పట్టణం, పరిసర గ్రామాలలో జనగణ నిర్వహించే సందర్భంలో స్థానికంగా ఉన్న ఉపాధ్యాయులను కూడా విధుల్లోకి తీసుకోవాలని సూచించారు. వేసవి సెలవుల సమయంలో మూల్యాంకన బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు జనగణ విధుల నుంచి మినహాయింపు కల్పించాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మాడిశెట్టి మహేష్, వేములవాడ పట్టణ అధ్యక్షుడు లావు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీపతి రాంప్రభు, గ్రామీణ మండల అధ్యక్షుడు కోటోజు రమేష్, ప్రధాన కార్యదర్శి గడప మధూకర్, కార్యవర్గ సభ్యులు యు. మహేష్, జి. రాజేశం తదితరులు పాల్గొన్నారు.



## విద్యాశాఖకు నిరాశను మిగిల్చిన బడ్జెట్



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
రాష్ట్ర బడ్జెట్‌లో విద్యాశాఖకు కేటాయించిన నిధులు నిరాశను మిగిల్చాయని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు దుమాల రమానాథ్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దుమాల రమానాథ్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఈసారి విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని ఆశించామని, కానీ కేవలం 8.2 శాతం మాత్రమే బడ్జెట్ కేటాయించడం వల్ల ఉపాధ్యాయులు, విద్యావేత్తలు నిరాశకు గురయ్యారని అన్నారు. ఈ కేటాయింపులతో విద్యాశాఖను అభివృద్ధి పథంలో నడపడం సాధ్యం కాదని,కనీసం 20 శాతం బడ్జెట్‌ను విద్యాశాఖకు కేటాయించాలని ఉపాధ్యాయ సంఘాలు, మేధావులు పలు సందర్భాల్లో డిమాండ్ చేస్తున్నప్పటికీ, ఏ ప్రభుత్వం వచ్చినా విద్యకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శించారు. విద్యే దేశ అభివృద్ధికి పునాది అని, అలాంటి కీలక రంగానికి మరింత నిధులు కేటాయించడం ద్వారా మాత్రమే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు

## ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై కేంద్రం ఉక్కుపాదం

### మరో 300 వెబ్‌సైట్లు బ్లాక్... మొత్తం సంఖ్య 8,400కి చేరిక

**బలగం టీవీ, న్యూఢిల్లీ**

దేశవ్యాప్తంగా అక్రమంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌లపై కేంద్ర ప్రభుత్వం తన కఠిన చర్యలను కొనసాగిస్తోంది. తాజాగా మరో 300 గ్యాంబ్లింగ్, బెట్టింగ్ వెబ్‌సైట్లు మరియు మొబైల్ యాప్‌లను బ్లాక్ చేసినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇప్పటివరకు బ్లాక్ చేసిన అక్రమ ప్లాట్‌ఫామ్‌ల మొత్తం సంఖ్య 8,400కు చేరినట్లు సమాచారం.

బ్లాక్ చేసిన వాటిలో ఆన్‌లైన్ స్పోర్ట్స్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లు, రౌలెట్, స్లాట్స్ వంటి గేమ్‌లు అందించే ఆన్‌లైన్ క్యాసినోలు, బెట్టింగ్ ఎక్స్ఛేంజ్‌లు ఉన్నాయి. అదేవిధంగా సట్టా/మట్కా నెట్‌వర్క్‌లు, నిజమైన డబ్బుతో ఆడే కార్డ్ గేమ్ యాప్‌లు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

గత ఏడాది ఆగస్టులో పార్లమెంట్ ఆమోదించిన 'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్, 2025' కింద ఈ చర్యలు చేపడుతున్నారు. 2025 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన ఈ చట్టం తర్వాతే సుమారు 4,900 వెబ్‌సైట్లను బ్లాక్ చేయడం గమనార్హం. ఈ చట్టం ప్రకారం పోకర్, రమ్మీ, ఫాంటసీ స్పోర్ట్స్ వంటి నిజమైన డబ్బుతో కూడిన గేమ్‌లను అందిస్తే మూడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు విధించే అవకాశం ఉంది. పరిశ్రమను పర్యవేక్షించేందుకు లిలి'ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా'లిలిను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడం, యువత వ్యసనాలకు గ కావడం, కొన్నిసార్లు ఆత్మహత్యలకు పాల్పడే ఘటనలు వెలుగులోకి రావడంతో ప్రభుత్వం ఈ కఠిన చర్యలు తీసుకుంటోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔసఉ) కూడా లిలిగేమింగ్ డిజార్డర్'లిలిను ఒక ఆరోగ్య సమస్యగా గుర్తించిన విషయం తెలిసిందే. అయితే ఈ చట్టం అన్ని రకాల ఆన్‌లైన్ గేమ్‌లను వ్యతిరేకించడం లేదు. ఈ-స్పోర్ట్స్‌తో పాటు సురక్షితమైన సోషల్, విద్యాపరమైన గేమ్‌లను ప్రోత్సహిస్తోంది. లాభాల ఆశ చూపించి వినియోగదారులను దోపిడీ చేసే బెట్టింగ్, గ్యాంబ్లింగ్ గేమ్‌లకు మరియు నైపుణ్యాన్ని పెంచే గేమ్‌లకు మధ్య స్పష్టమైన తేడాను ఈ చట్టం చూపిస్తోంది.



## కేరళలో అధికార మార్పుకు ప్రజలు సిద్ధం: రాహుల్ గాంధీ

### యూడీఎఫ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పిలుపు

**బలగం టీవీ, హైదరాబాద్**

కేరళలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ క్ష్ముఘ్రబ్రశ్రీ +ఘఅస్త్రఅ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలు అధికార మార్పుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొంటూ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

యూడీఎఫ్ తరపున పోటీ చేసే అభ్యర్థులు ప్రజల గొంతుకను, ఆశయాలను ప్రతిబింబిస్తున్నారని రాహుల్ గాంధీ అన్నారు. అనుభవజ్ఞులైన నాయకులు, మార్పు కోరుకునే యువత కలయికే ఈ కూటమి అని పేర్కొన్నారు. కేరళ ప్రజలు తన కుటుంబ సభ్యుల్లాంటివారని, రాష్ట్ర అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాష్ట్రుంష్ట్రఅ ఎష్ఘుతీశీశీతీ కూడా ఎల్‌డీఎఫ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రం విదేశీ నగదు, లాటరీలు, మద్యం ఆదాయంపై అధికంగా ఆధారపడుతోందని ఆరోపించారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ నాటికే ప్రభుత్వ ఖజానా ఖాళీ అవయూడీఎఫ్ ఎన్నికల ప్రణాళిక చాలా సానుకూలంగా ఉందని థరూర్ తెలిపారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనుకూల వాతావరణం కల్పించడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెన్షన్ వంటి హామీలు అమలు చేస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి ప్రాజెక్టుల కంటే అప్పులు, వడ్డీలు, జీతాలు, పెన్షన్లకే ఎక్కువ ఖర్చు చేస్తున్నారని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పోరు ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్యనే ఉంటుందని థరూర్ అన్నారు. ప్రస్తుతం అసెంబ్లీలో దీష్ఘుతీఫ్‌అఘ జీుఅఘ్ఘుఘతీఎకి ఒక్క సీటు కూడా లేదని, కొద్ది సీట్లు గెలిచినా అది వారికి పెద్ద విజయంలా భావిస్తారని వ్యాఖ్యానించారు.



## తమిళనాడు ఎన్నికల్లో కొత్త పొత్తు

- శశికళ పార్టీ--పీఎంకే కలిసి పోటీ

**బలగం టీవీ, చెన్నై**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ మరో కొత్త రాజకీయ పొత్తు తెరపైకి వచ్చింది. ఎ. ఖ. ూఘంఅఘ్శ్రీఘ స్థాపించిన ఆల్ ఇండియా పురట్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కళగం పార్టీ, ా. క్ష్ముఘుసీంం సారథ్యంలో ఉన్న పాట్టాలి మక్కల్ కట్చి (పీఎంకే)తో చేతులు కలిపింది. తమిళనాడుతో పాటు పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కలిసి పోటీ చేయనున్నట్లు రెండు పార్టీలు సంయుక్త ప్రకటనలో వెల్లడించాయి.

పొత్తులపై చర్చల భాగంగా శశికళ, రామదాస్‌ను విల్లుపురంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ఎన్నికల వ్యూహాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ఇందుకు ముందు ఎఅయిఘఎ నేతృత్వంలోని టీవీకేతో పొత్తు చర్చలు జరిగాయని వదంతులు వచ్చినప్పటికీ, ఆ పార్టీ వాటిని ఖండించింది. ఇదిలా ఉండగా రామదాస్ తనయుడు అన్బుమణి రామదాస్ ఇటీవల అన్నాడీఎంకేతో అవగాహన కుదుర్చుకుని ఎన్డీయే కూటమిలో చేరడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

ఈసారి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొనే అవకాశం కనిపిస్తోంది. డీఎంకే నేతృత్వంలోని కూటమి, అన్నాడీఎంకే సారథ్యంలో ఉన్న ఎన్డీయే కూటమి మధ్య ప్రధాన పోటీ ఉండగా, టీవీకే కూడా స్వతంత్రంగా ఎన్నికల బరిలోకి దిగుతోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 29న ఒకే విడతలో జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.



## పుదుచ్చేరిలో ఎన్డీయే సీట్ల పంపకం ఖరారు

- ఏఐఎన్ఆర్‌సీకి 16, బీజేపీకి 10 స్థానాలు

**బలగం టీవీ, పుదుచ్చేరి**

పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చీఫ్ఙశీఘ్శ్రీ ఙవఎశీఎ్తీఫ్ఙఎ ాశ్రీశ్రీఘఅఎవ కూటమిలో సీట్ల పంపకం ఖరారైంది. ముఖ్యమంత్రి N. Rangaswamy సారథ్యంలో ఉన్న ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ 16 స్థానాల్లో పోటీ చేయనుండగా, భాగస్వామ్య పక్షమైన Bharatiya Janata Party 10 సీట్లలో బరిలోకి దిగనుంది. కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలు అయిన అన్నాడీఎంకే, ాశీఎ జీఘఅంష్ట్రఘ్ఎఅ్ఘతీఎ (ఎల్‌జేకే)లకు చెరో రెండు స్థానాలు కేటాయించారు.

ఎన్డీయే కూటమితో పొత్తు కొనసాగింపుపై కొద్దిరోజులుగా కొనసాగిన అనుమానాలకు తెరదిస్తూ, బీజేపీతో కలిసి ఎన్నికలకు వెళ్తున్నట్లు రంగస్వామి ప్రకటించారు. ఈసారి ఆయన తట్టంచవాడి, మంగళం నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారు.పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐఎన్ఆర్‌సీ 10 సీట్లతో అతిపెద్ద పార్టీగా నిలిచింది. ఙతీఘజఅఘ వీఐఅఅవ్తీఘ ఖుఒష్ట్రుస్త్రుఎ, కాంగ్రెస్, బీజేపీలు చెరో 6 సీట్లు గెలుచుకున్నాయి. 2016 ఎన్నికల్లో కాంగ్రెస్ 15 స్థానాలతో మెజారిటీ సాధించింది.

## పశ్చిమ్ బెంగాల్ ఎన్నికల టీఎంసీ మేనిఫెస్టో విడుదల

- నాలుగోసారి అధికారమే లక్ష్యంగా

### కీలక హామీలు

**బలగం టీవీ, హైదరాబాద్**

పశ్చిమ్ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మీుఎ్ఘు దీుఅవతీయవవ శుక్రవారం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పది కీలక హామీలను ప్రకటించారు.

రాష్ట్రంలో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2011 నుంచి తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతున్న నేపథ్యంలో ఈసారి కూడా విజయం సాధిస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

గత ఎన్నికల్లో బీజేపీ 77 సీట్లు సాధించి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. దీంతో ఈసారి టీఎంసీ--బీజేపీల మధ్య హోరాహోరీ పోరు తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**మహిళలు, యువతకు కీలక హామీలు**

ప్రస్తుతం మహిళలకు ఇస్తున్న నెలవారీ ఆర్థిక సాయాన్ని రూ.1,000 నుంచి రూ.1,500కు పెంచుతామని, ఎస్సీ/ఎస్టీ మహిళలకు రూ.1,700 అందజేస్తామని మమతా హామీ ఇచ్చారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.1,500 భృతి అందజేస్తామని తెలిపారు.

**విద్య, వైద్యం రంగాల అభివృద్ధి**



పాఠశాలలను ఆధునీకరించి ఈ-లెర్నింగ్ సౌకర్యాలు కల్పిస్తామని, ఇంటి వద్దకే నాణ్యమైన వైద్య సేవలు అందించేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

రైతుల కోసం రూ.30 వేల కోట్లతో ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడతామని వెల్లడించారు. అలాగే ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు, శుద్ధి చేసిన తాగునీరు అందించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తగా ఏడు జిల్లాలు, మున్సిపాల్టీలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి లాజిస్టిక్స్, పోర్టులు, గ్లోబల్ ట్రేడ్ సెంటర్ అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని వివరించారు.

**కేంద్రంపై విమర్శలు**

ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో పాటు ఎన్నికల కమిషన్‌పై మమతా తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి విభజన రాజకీయాలను తిరస్కరించాలని పిలుపునిచ్చారు.

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారస్థాయికి...

### గల్ఫ్ దేశాలకు విస్తరించిన ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణలు



**బలగం టీవీ, హైదరాబాద్**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమవుతున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ప్రారంభమైన ఘర్షణలు ఇప్పుడు గల్ఫ్ దేశాల వరకూ విస్తరించాయి. వరుసగా జరుగుతున్న డ్రోన్ దాడులు, వైమానిక దాడులు, సైనిక కదలికలతో ప్రాంతమంతా యుద్ధ వాతావరణాన్ని తలపిస్తోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ శత్రు దేశాలకు ఘాటు హెచ్చరికలు జారీ చేసినట్లు సమాచారం. శత్రువుల భద్రతను దెబ్బతీయాలని పిలుపునిస్తూ ఆయన పేరుతో ప్రకటన విడుదలైంది. ఇటీవల ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్ ఇజ్రాయెల్ దాడిలో మరణించిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడినట్లు తెలుస్తోంది.

ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఘర్షణలో తొలి రోజే ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించినట్లు సమాచారం. అనంతరం ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ బాధ్యతలు స్వీకరించినప్పటికీ ఇప్పటివరకు ప్రజల ముందుకు రాలేదు. దాడుల్లో గాయపడి ఉండవచ్చని అమెరికా, ఇజ్రాయెల్ అధికారులు అనుమానిస్తున్నారు. అందువల్ల ఆయన సందేశాలు ప్రకటనల రూపంలోనే విడుదలవుతున్నట్లు భావిస్తున్నారు.

ఇక గల్ఫ్ ప్రాంతంలో ఇరాన్ దాడులు తీవ్ర ఆందోళనకు దారితీస్తున్నాయి. కువైట్‌లోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం మినా అల్-అహ్మదీపై ఇరాన్ వరుసగా డ్రోన్ దాడులు చేసింది. రంజాన్ సందర్భంగా జరిగిన ఈ దాడుల్లో భారీ అగ్నిప్రమాదం సంభవించినప్పటికీ ప్రాణనష్టం జరగలేదని కువైట్ అధికారులు తెలిపారు. అదే సమయంలో కువైట్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌పైనా దాడులు జరిగినట్లు సమాచారం. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన మౌలిక సదుపాయాలన్నీ తమ లక్ష్యమని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ స్పష్టం చేసింది.

ఇరాన్ దాడుల ప్రభావం బహ్రెయిన్ వరకు కనిపించింది. అక్కడ ఒక గిడ్డంగి డ్రోన్ దాడితో అగ్నికి ఆహుతైంది. అయితే ప్రాణనష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. మరోవైపు సౌదీ అరేబియా తమ గగనతలంలోకి ప్రవేశించిన నాలుగు ఇరాన్ డ్రోన్లను కూల్చివేసినట్లు ప్రకటించింది. ఇదే సమయంలో ఇజ్రాయెల్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. నౌరూజ్ పండుగ సందర్భంగా రాజధాని టెహ్రాన్‌పై భారీ వైమానిక దాడులు జరిపినట్లు సమాచారం. ఈ దాడుల్లో పలువురు మరణించినట్లు తెలుస్తోంది. ఇరాన్ మిలిటరీ కేంద్రాలనే లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించామని ఇజ్రాయెల్ రక్షణ దళాలు తెలిపాయి.

పరిస్థితిని అమెరికా సైతం దగ్గరగా గమనిస్తోంది. అవసరమైతే సైనిక బలగాలను మోహరించేందుకు సిద్ధమవుతోంది. ఇరాన్‌పై చర్యల కోసం అదనంగా నాలుగు వేల మంది మెరైన్లు, నావికులను పంపే యోచనలో ఉన్నట్లు సమాచారం. అలాగే పలు యుద్ధనౌకలను పశ్చిమాసియాకు తరలిస్తోంది. అమెరికా పశ్చిమ తీరంలో నుంచి బయలుదేరిన బాక్సర్ యాంఫిబియస్ రెడీ గ్రూప్‌లో ఎఫ్-35 యుద్ధవిమానాలు, క్షిపణులు, యాంఫిబియస్ వాహనాలు సహా ఆధునిక యుద్ధ సామగ్రి ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 2500 మంది మెరైన్లతో పాటు యుఎస్ఎస్ ట్రిపోలీ యుద్ధనౌకను ఆ ప్రాంతానికి పంపింది.

తాజా దాడుల్లో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్‌కు చెందిన అధికార ప్రతినిధి జనరల్ అలీ మొహమ్మద్ నైనీ మరణించినట్లు ఐఆర్‌జీసీ ధ్రువీకరించింది. ఈ నేపథ్యంలో ఐఆర్‌జీసీ మరోసారి ఘాటు హెచ్చరికలు జారీ చేస్తూ శత్రువులు పూర్తిగా అలసిపోయే వరకు యుద్ధం కొనసాగుతుందని ప్రకటించింది. మొత్తంగా ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణలు ప్రాంతీయ యుద్ధానికి దారి తీసే ప్రమాదం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గల్ఫ్ దేశాల్లో పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే అవకాశముంది.

**భారత్‌కు ఎల్ఎన్‌జీ సరఫరాపై ముప్పు**

ఇరాన్ దాడుల ప్రభావంతో ఖతార్‌లో ఎల్ఎన్‌జీ ఉత్పత్తి సామర్థ్యం సుమారు 17 శాతం తగ్గినట్లు సమాచారం. దీంతో భారత్‌కు ఎల్ఎన్‌జీ సరఫరాపై ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ ఇంధన మార్కెట్లలో అనిశ్చితి పెరుగుతున్న నేపథ్యంలో పరిస్థితి మరింత

## చంపేస్తామంటూ కేంద్ర మంత్రి జయంత్ చౌదరికి బెదిరింపు కాల్

**బలగం టీవీ, హైదరాబాద్**

కేంద్ర మంత్రి, రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్ఎల్‌డీ) అధినేత Jayant Chaudharyకు గుర్తుతెలియని నంబర్ నుంచి బెదిరింపు కాల్ రావడం కలకలం రేపింది. శుక్రవారం వచ్చిన ఈ కాల్‌లో చంపేస్తామంటూ హెచ్చరించినట్లు సమాచారం. దీంతో మంత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో కాలర్‌ను పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌కు చెందిన 'ఇస్మయిల్'గా గుర్తించినట్లు తెలుస్తోంది. మంత్రి అధికారిక పర్యటనల వివరాలను సేకరించి బెదిరింపులకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. అలాగే మొత్తం వ్యవహారంపై పశ్చిమ బెంగాల్ పోలీసులు కూడా దర్యాప్తు చేపట్టారు.

ప్రధానమంత్రి మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంలో స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ సహాయ మంత్రిగా (స్వతంత్ర బాధ్యతలు) జయంత్ చౌదరి కొనసాగుతున్నారు. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో ప్రాంతీయ పార్టీగా ఉన్న ఆర్ఎల్‌డీకి ఆయన నేతృత్వం వహిస్తున్నారు.



గతంలో సమాజ్‌వాదీ పార్టీతో ఆర్ఎల్‌డీ పొత్తు పెట్టుకుంది. అయితే మాజీ ప్రధాని జష్ఘుతీఘఅ ాఅఅస్త్రష్ట్రకు భారతరత్న ప్రకటించిన నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీతో ఆర్ఎల్‌డీ చేతులు కలిపింది. అనంతరం ఎన్డీయే విజయం సాధించడంతో జయంత్ చౌదరి కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఇదిలా ఉండగా ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ దనేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్ఎల్‌డీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ బెదిరింపు ఘటనతో కేంద్ర మంత్రుల భద్రతపై మరోసారి చర్చ ప్రారంభమైంది. పోలీసులు కాలర్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు.



## మాల్దీవుల్లో స్పీడ్‌బోట్ ప్రమాదం

### పారిశ్రామికవేత్త గౌతమ్ సింఘానియా గాయాలు -- ఇద్దరు భారతీయులు గల్లంతు

**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రముఖ పారిశ్రామికవేత్త, రేమండ్ గ్రూప్ ఛైర్మెన్ గౌతమ్ సింఘానియా మాల్దీవుల్లో జరిగిన స్పీడ్‌బోట్ ప్రమాదంలో గాయపడ్డారు. ఆయన ప్రయాణిస్తున్న బోటు సముద్రంలో పల్టీ కొట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు భారతీయులు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. సమీపంలో శుక్రవారం ఉదయం ఈ దుర్ఘటన జరిగింది. మొత్తం ఏడుగురు ప్రయాణికులతో వెళ్తున్న స్పీడ్‌బోట్ అదుపుతప్పి బోల్తా పడింది. వీరిలో ఐదుగురు భారతీయులు, ఒక బ్రిటిష్ మహిళ, ఒక రష్యన్ మహిళ ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఐదుగురు సముద్రంలో పడిపోయారు.

ప్రమాదం అనంతరం సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగి సింఘానియాతో పాటు మరికొందరిని సురక్షితంగా రక్షించాయి. ఈ ఘటనలో ప్రముఖ ర్యాలీ డ్రైవర్ ఘతీఅ ాఅఅస్త్రష్ట్ర గల్లంతైన వారిలో ఒకరిగా గుర్తించారు. స్వల్ప గాయాలపాలైన గౌతమ్ సింఘానియాను ముంబైకి తరలించారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నారని, ఆరోగ్యం నిలకడగా ఉందని ఆయన ప్రతినిధి వెల్లడించారు. గల్లంతైన ఇద్దరు భారతీయుల కోసం మాల్దీవుల అధికారులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఈ ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతోంది.

zomato

## యూజర్లపై జొమాటో మరో భారం

- ప్లాట్‌ఫామ్ ఛార్జీ రూ.14.90కి పెంపు -- యూనిట్ ఎకనామిక్స్ మెరుగుదల లక్ష్యం

**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో తన యూజర్లపై మరోసారి అదనపు భారం మోపింది. ప్రతి ఆర్డర్‌పై వసూలు చేసే ప్లాట్‌ఫామ్ ఫీజును 19.2 శాతం పెంచింది. తాజా పెంపుతో ఒక్కో ఆర్డర్‌పై రూ.2.40 అదనంగా వసూలు చేయనుంది. శుక్రవారం నుంచి జొమాటో యాప్‌లో ఈ మార్పులు అమల్లోకి వచ్చినట్లు వినియోగదారులు గమనించారు.

ఈ పెంపుతో జీఎస్టీకి ముందు ప్లాట్‌ఫామ్ ఫీజు రూ.12.50 నుంచి రూ.14.90కి చేరింది. ఎల్పీజీ, ముడిచమురు ధరల పెరుగుదలతో రెస్టారెంట్లు, డెలివరీ భాగస్వాముల నిర్వహణ వ్యయాలు పెరగడం కంపెనీ నిర్ణయానికి కారణంగా తెలుస్తోంది. మార్జిన్లు, యూనిట్ ఎకనామిక్స్‌ను మెరుగుపరచుకోవడమే లక్ష్యంగా ఈ ఫీజు సవరణ చేపట్టినట్లు పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

జొమాటో 2023 ఆగస్టులో తొలిసారి ఆర్డర్‌పై రూ.2 ప్లాట్‌ఫామ్ ఫీజును ప్రవేశపెట్టింది. అనంతరం దశలవారీగా పెంచుతూ వస్తోంది. గతేడాది సెప్టెంబర్ 2025లో చివరిసారిగా ఫీజును సవరించగా, అంతకుముందు పండుగల సీజన్‌లో ఫిబ్రవరిలో రూ.6 నుంచి రూ.10కు పెంచిన విషయం తెలిసిందే. జొమాటోకు పోటీగా ఉన్న స్విగ్గీ ప్రస్తుతం పన్నులతో కలిపి ప్రతి ఆర్డర్‌పై రూ.14.99 ప్లాట్‌ఫామ్ ఫీజు వసూలు చేస్తోంది. ఇదిలా ఉండగా, జొమాటో మాతృ సంస్థ 'ఎటర్నల్' షేరు శుక్రవారం 1.86 శాతం లాభపడి రూ.233 వద్ద ముగిసింది. డిసెంబర్ త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ నికర లాభం 72.88 శాతం పెరిగి రూ.102 కోట్లకు చేరినట్లు ప్రకటించింది.

### బాల కార్మికత్వం, భిక్షాటన నిర్మూలనకు

# కట్టుదిట్టమైన చర్యలు...



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

బాల కార్మికత్వం, భిక్షాటన నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన అన్నారు.మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, కలెక్టర్ శ్రీమతి గరిమ అగ్రవాల్ మార్గదర్శకత్వంలో, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని గంగిరెద్దుల కాలనీని దత్తత తీసుకుని, కాలనీలోని పిల్లలకు మెరుగైన విద్య, ఆరోగ్యం మరియు రక్షణ సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించారు కాలనీవాసులతో సమావేశమై పిల్లల విద్యా స్థితిగతులు మరియు ఆధార్ నమోదు పై సమీక్ష నిర్వహించారు. ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.. ఈ సందర్భంగా మర్రిపల్లి చందన మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల కార్మికత్వం మరియు భిక్షాటన నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి, ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా పాఠశాలకు హాజరు కావాలని సూచించారు.అదనంగా, కాలనీలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీని బలోపేతం చేసి, పిల్లల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం రుద్రంగి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలును సందర్శించి, అందిస్తున్న సేవలు, పౌష్టికాహారం మరియు శిశు సంరక్షణపై సమీక్ష నిర్వహించారు. రుద్రంగి మండలంలోని మానలా ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించి, మౌలిక వసతులు మరియు తాగునీటి సరఫరా పై ఆరా తీశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.తదుపరి కేజీబీవీ స్కూల్, రుద్రంగిని సందర్శించి, విద్యార్థుల భోజన సదుపాయాలు మరియు ఇతర సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సనుగుల గ్రామ సర్పంచ్ బి. లావణ్య, ఉపసర్పంచ్ ఎస్. స్వామి, జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం, చందుర్తి మండల ఎంపీడీవో శ్రీమతి రాధా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కవిత, హైస్కూల్ హెడ్ మాస్టర్ సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ కె. ముఖేష్, కేజీబీవీ ఎస్.వో, రుద్రంగి, అంగన్వాడీ టీచర్లు, ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# టీ20 సిరీస్‌లో కివీస్ ముందంజ

- **మూడో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 8 వికెట్ల ఘన విజయం**

**బలగం టీవి, హైదరాబాద్**

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్ జట్టు ఆధిక్యం సాధించింది. మూడో టీ20లో కివీస్ 8 వికెట్ల తేడాతో సఫారీలపై ఘన విజయం సాధించి సిరీస్‌లో ముందంజ వేసింది. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 137 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని న్యూజిలాండ్ జట్టు 16.2 ఓవర్లలో కేవలం రెండు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ టామ్ లాథమ్ 55 బంతుల్లో 63 పరుగులతో అజేయంగా నిలిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తన ఇన్నింగ్స్‌లో ఏడు ఫోర్లు, రెండు సిక్స్‌లతో సఫారీ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. సింపాల (1/26), మహారాజ్ (1/30) ఒక్కో వికెట్ సాధించారు. ముందుగా బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 136 పరుగులు మాత్రమే చేసింది. న్యూజిలాండ్ బౌలర్లలో జెమీసన్ (2/42), సాంట్నర్ (2/21), సీయర్స్ (2/27) రాణించడంతో సఫారీ బ్యాటర్లు నిలదొక్కుకోలేకపోయారు. మోకెనా 26 పరుగులతో అజేయంగా నిలిచినా ఇతరులు పెద్దగా రాణించలేదు. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనకు ఫెర్గుసన్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ట్రేడిషనల్ డే వేడుకలు







**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

సరోజినీదేవి, 20-03-2026: స్థానికంగా ఉన్న శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సంప్రదాయ దినోత్సవం వేడుకలు ఎంతో ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు భారతీయ సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించారు.

విద్యార్థులు వివిధ ప్రాంతాల సంప్రదాయ వేషధారణలో పాల్గొని అందరిని ఆకట్టుకున్నారు. పాటలు, నృత్యాలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రేక్షకులను అలరించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పల్లె రాజు రెడ్డి గారు మాట్లాడుతూ, మన సంస్కృతి మరియు సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ విలువలపై అవగాహన పెంచుతాయని తెలిపారు. ఉపాధ్యాయురాలు శ్రీమతి పల్లె ఉమ , నవీన్, బాబు గారు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు కూడా పాల్గొని విద్యార్థులను అభినందించారు. సంప్రదాయ దినోత్సవం కార్యక్రమం సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది.

# పుస్తెల తాడు లాక్కెళ్లిన దొంగల అరెస్ట్

- **బంగారు ఆభరణాలు, ద్విచక్ర వాహనం స్వాధీనం -- నిందితులకు రిమాండ్**

**బలగం టీవి, హైదరాబాద్**



మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడు లాక్కెళ్లిన ఇద్దరు దొంగలను సిరిసిల్ల పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి రెండు బంగారు పుస్తెలు (4.4 గ్రాములు), ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాలను పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వెల్లడించారు.

పోలీసుల వివరాల ప్రకారం, ఈ నెల 17వ తేదీ రాత్రి సిరిసిల్ల పట్టణ పరిధిలోని సాయినగర్‌లో మేర్గు లత తన ఇంటి గేటు బయటకు రాగానే ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు అడ్రస్ అడుగుతున్నట్లు నటించి మెడలో ఉన్న బంగారు పుస్తెలను బలవంతంగా తెంపుకుని ద్విచక్ర వాహనంపై పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

సాంకేతిక ఆధారాలతో నిందితులను సయ్యద్ మౌలాన (22), మంగురు ప్రకాష్ యాదవ్ (19)గా గుర్తించారు. వారు సిరిసిల్లకు వస్తున్నారనే సమాచారంతో రడుగు చౌరస్తా వద్ద అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి బంగారు ఆభరణాలు, వాహనం, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు స్వీయ రక్షణ కోసం ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్--100కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# మానేరులో దూకి యువకుడు ఆత్మహత్య..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**



ఎగువ మానేరు లో యువకుడు దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన దుంపటి వినయ్ కుమార్ (31) కవలలు కాగా ట్విన్స్ డే రోజు కవలలను పెళ్లి చేసుకున్నారు.హైదరాబాద్ ఓ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న వినయ్ ఉగాది పండుగ రోజు ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాని వినయ్ గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి వినయ్ మృతికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భూ యజమానులకు సమంజసమైన పరిహారం

**జిల్లా రెవెన్యూఅధికారి వెంకటాచారి**

**బలగం టీవి, హైదరాబాద్**



పారడైస్ జంక్షన్ నుంచి డైరీ ఫార్మ్ వరకు ఎన్‌హెచ్-44పై ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఎలి వేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు సంబంధించి, భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) ఈ. వెంకటాచారి ఆధ్వర్యంలో భూ యజమానులతో 'డీఎల్ఎన్‌సీ' సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో భూసేకరణకు సంబంధించిన పరిహారంపై యజమానులతో అధికారులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటాచారి మాట్లాడుతూ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం భూములను కోల్పోతున్న యజమానుల ఆందోళనలను ప్రభుత్వం గుర్తిస్తోందని, వారి నుంచి వచ్చిన అభ్యం తరాలను కచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి యజమానికి ప్రభుత్వం నిర్ణయిం చిన మేరకు సమంజసమైన, న్యాయబద్ధమైన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**నిర్ణయాత్మక అంశాలు..**

భూసేకరణలో భాగంగా స్థలాలు కోల్పోతున్న వ్యక్తుల పేర్లు, స్థలం విస్తీర్ణం వంటి వివరాల్లో ఏవైనా చిన్నపాటి పొరపాట్లు ఉంటే వాటిని పూర్తిగా సవరించిన తర్వాతే అవార్డు జారీ చేయడం జరుగుతుందని డీఆర్వో పేర్కొన్నారు. భూ యజమానులకు చెందిన ప్రతి గుంట, ప్రతి సెంటు భూమికి ప్రభుత్వం నిర్ణయిం చిన మార్గ దర్శకాల మేరకు నష్టపరిహారం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ ప్రొటెక్షన్) టి. రవి, హెచ్ఎండీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వై. సుదర్శన్ అధికారులు పాల్గొన్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా, యజమానులందరికీ మేలు జరిగేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.



## అరుదైన ఘనత సాధించిన కొండూరు రవీందర్ రావు..

**-బీ ఐ ఆర్ డి పాలక మండలి సభ్యునిగా మూడోసారి నామినేషన్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

తెలంగాణకు చెందిన ప్రముఖ సహకార రంగ నేత కొండూరు రవీందర్ రావు అరుదైన ఘనతను సాధించారు. నాబార్డ్ అనుబంధ సంస్థ బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ , లక్నో పాలక మండలి సభ్యునిగా ఆయనను నాబార్డ్ చైర్మన్ మూడోసారి నామినేట్ చేశారు. ఈ పదవీకాలం 2028 వరకు కొనసాగనుంది. ఈ ఎంపికతో రవీందర్ రావు పాలక మండలిలో వరుసగా మూడోసారి సభ్యునిగా ఎన్నికైన తొలి వ్యక్తిగా నిలిచారు.ఇప్పటికే సహకార బ్యాంకింగ్ రంగంలో విశేష సేవలందిస్తూ, దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రవీందర్ రావు, గతంలో కూడా ఈ సంస్థలో సభ్యునిగా సేవలందించారు.రవీందర్ రావు ఈ ఘనతను సాధించడం, తెలంగాణకు గర్వకారణంగా నిలిచింది. ఆయన కృషి, దృఢత, మరియు సమర్థత ఈ అరుదైన ఘనతకు కారణమని పరిశీలకులు పేర్కొంటున్నారు.

# పరిశుభ్రతలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

- **ఎంఎంసీ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**బలగం టీవి, హైదరాబాద్**



నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం కోసం అధికారులతోపాటు ప్రజలు సహకరించాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ కష్ణారెడ్డి కోరారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న 99 రోజుల కార్యా చరణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగం గా శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని పీఎస్ రావు నగర్ లో గల దమ్మాయిగూడ, భవానీ నగర్ ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ దమ్మాయిగూడ ప్రాంతంలో విస్తతంగా పర్యటించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. నగర పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ వివిధ ప్రాంతా ల్లో జరుగుతున్న కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక దుకాణదారులు, నిర్మాణ స్థలాల్లో పని చేస్తున్న కార్మికులు, ఖాళీ స్థలాల యాజమానులతో కమిషనర్ మాట్లాడారు. దుకాణదారులు చెత్తను రోడ్డుపై వేయొద్దని సూచించారు. దుకాణా వస్తువులను రోడ్డుపై పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేయవద్దని హెచ్చరించారు. మళ్లీ రోడ్డుపై చెత్తవేయడం గానీచ వస్తువులు రోడ్డుపై పెట్టడం కానీ చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. నిర్మాణ కార్యకలాపాల వల్ల ఏర్పడే దుమ్ము, ఇసుక, రాళ్లు,ఇతర వ్యర్థ పదార్థాలను నిర్లక్ష్యంగా రోడ్లపై వేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు. నిర్మాణాలు చేపట్టే వారు నిర్మాణ సామాగ్రిని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పక్కకు డంప్ చేసుకోవాలని సూచించారు. నిర్మాణ వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డుపై గానీ, ఖాళీ ప్రదేశాల్లో గానీ వేయొద్దని తెలిపారు. ప్రజలు, వ్యాపా రులు నగర పరిశుభ్రతకు సహకరించాలనీ, నియమ నిబంధనలు పాటిం చకపోతే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అనంతరం కమిషనర్ దమ్మాయిగూడ భవానీ నగర్ నాలాను సందర్శించి, అక్కడి పరిస్థితు లను సమీక్షించారు. నాలాలో పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలు, కూల్చివేత వ్యర్థాలు, ప్లాస్టిక్, ఇతర చెత్త వల్ల నాలాల్లోని నీటి ప్రవాహం అడ్డంకులకు గురవుతోందని గుర్తించారు. దీనివల్ల వర్షాకాలంలో నీటి నిల్వలు, వరదల ప్రమాదం పెరిగే అవకాశం ఉందని పేర్కొ న్నారు. వెంటనే నాలాల్లో ఉన్న చెత్తను వ్యర్థాల ను తొలగించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్‌లో నాలాల్లో చెత్త వేయకుం డా కఠిన చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. ఇకపై స్థానిక ప్రజలు నాలాల్లో చెత్త వేయకుండా కట్టడి చేయాలనీ, ఇందుకు కఠిన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని ఆదేశించారు. అవసరమైతే అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం పెంపొందించాలని సూచించారు. నాలాల్లో ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలనీ, తరచూ తనిఖీలు నిర్వహిస్తూ పరిస్థితులను సమీక్షించాలని కమిషనర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంబంధిత విభాగాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ వేగంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# బడ్జెట్‌లో బీసీలకు మరోసారి అన్యాయం

**ఎంపీ ఆర్ కృష్ణయ్య**

**బలగం టీవి, హైదరాబాద్**



మొత్తం అసెంబ్లీ ప్రవేశపెట్టిన మొత్తం బడ్జెట్ లో 3 లక్షల 24వేల కోట్లల్లో బీసీలకు కేవలం 12,511 కోట్లు మాత్రమే కేటాయించి తీవ్ర అన్యాయం చేశారని ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై పత్రిక ప్రకటన ద్వారా స్పందించారు.గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ప్రతి సంవత్సరం 20,000 కోట్లు కేటాయిస్తామని, అలాగే కామారెడ్డి డెకరేషన్‌లో కుడా ప్రకటించారు. 3సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. కానీ ఇంత వరకు వాగ్దానం నెరవేర్చలేదన్నారు. కొనసాగుతున్న స్కీములకు బడ్జెట్ పెంచలేదు. యదా తదాంగా రొటీన్ గా బడ్జెట్ పెట్టారు. కానీ బీసీల పట్ల ఎలాంటి ప్రగతి పురోగతి కనిపించలేదన్నారు.ఒక వైపు స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించి దానిపై శ్రద్ధ తీసుకోవడం లేదు. ఇంకొక వైపు తమ చేతుల్లో యున్న బడ్జెటు పెంచకుండ బీసీ వ్యతిరేక వైఖరి అవలంభిస్తున్నారని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన వాగ్దానాలకు ఒక్క దానికి కూడా బడ్జెటు కేటాయించకుండ బీసీలను అణచి పెడుతున్నారని విమర్శించారు.రాష్ట్రంలో బీసీ గురుకుల పాఠశాలలో అన్ని అద్దె భవనాలలో కొనసాగుతున్నాయన్నారు. కానీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కేవలం 100 కోట్లు మాత్రమే కేటాయించి అవమానం చేశారు. కనీసం 5000 కోట్లు కేటాయించాలని కోరితే 100 కోట్లు కేటాయించి అవమానం చేస్తారా- ఇదేనా మీరు బీసీలకు ఇచ్చే గౌరవం అని ప్రశ్నించారు. బీసీ కార్పొరేషన్ కు 16 బి.సి కుల ఫెడరేషన్లు కేటాయించిన బడ్జెట్ ఏ మూలకు సరిపోదన్నారు. రాష్ట్రంలో దాదాపు 10లక్షలాదిమంది బీసీ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తులు చేసుకొని వేచి చూస్తున్నారు. వీరికి సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి దాదాపు 8వేల కోట్లు కావాలని కోరారు. దీనికి బడ్జెటు పెంచాలని కోరారు. ఫీజు రియంబర్స్ మెంట్ పథకం బకాయిలకు బడ్జెట్ కేటాయించకుండా బీసీలు ఉన్నత విద్యా చదవ కుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు పూర్తి ఫీజులు ఇస్తూ కేవలం బీసీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. ఎన్నికల వాగ్దానంలో పూర్తి ఫీజులు ఇస్తామని వాగ్దానం చేశారు. కానీ ఈ వాగ్దానం తగ్గట్లు బడ్జెట్ కేటాయింపు లేదు.ఈ బడ్జెటును సమీక్షించి ఎన్నికల వాగ్దానం ప్రకారం బడ్జెటు పెంచాలని కోరారు.

## ఏప్రిల్ 1 నుంచి టాటా కార్ల ధరల పెంపు

**బలగం టీవి, హైదరాబాద్**

: ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్ లిమిటెడ్ ఏప్రిల్ 1, 2026 నుంచి తన కార్ల ధరలను పెంచనున్నట్లు ప్రకటించింది. ఉత్పత్తి వ్యయం, ముడిసరుకు ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ (ఐసీఈ) ప్యాసింజర్ వాహనాల శ్రేణిలో ధరలను స్వల్పంగా సవరించనున్నట్లు పేర్కొంది. సగటున ధరల పెరుగుదల సుమారు 0.5 శాతం మేర ఉంటుందని, అయితే మోడల్, వేరియంట్‌ను బట్టి పెంపు మారుతుందని వెల్లడించింది. పెరుగుతున్న ముడిసరుకు ఖర్చులను పాక్షికంగా భర్తీ చేసుకునే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపింది. ఇప్పటికే టాటా మోటార్స్ తన కమర్షియల్ వాహనాల ధరలను కూడా పెంచింది. వాహనం రకాన్ని బట్టి 1.5 శాతం వరకు పెంపు అమలు చేసింది. ఇదిలా ఉండగా, జర్మన్ ఆటోమొబైల్ దిగ్గజం ఆడి సంస్థ కూడా ఏప్రిల్ 1 నుంచి తన కార్ల ధరలను సుమారు 2 శాతం మేర పెంచనున్నట్లు ప్రకటించింది. మెటల్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ధరల సవరణపై నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వెల్లడించింది.

balagamtv100@gmail.com

# త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్న తెలుగు హీరోయిన్..



## వైజాగ్‌లో సందడి !!

"ఈషా రెబ్బ" .. తెలుగు సినీ పరిశ్రమలో రాణిస్తున్న అతికొద్ది మంది తెలుగు హీరోయిన్లలో ఈమె కూడా ఒకరు. అందం మాత్రమే కాకుండా సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ.. చిన్న సినిమాల నుంచే తన ప్రయాణాన్ని మొదలుపెట్టి క్రమంగా ఇండస్ట్రీలో ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. అంతకు ముందు ఆ తర్వాత సినిమాతో కథానాయికగా గుర్తింపు పొందిన ఈ భామ.. ఆ తర్వాత అమీ తుమీ, విస్మయం, బ్రాండ్ బాబు వంటి విభిన్న కథాంశాలున్న సినిమాల్లో మెప్పించింది. అంతే కాకుండా పెద్ద హీరోల సినిమాల్లోనూ ఈషాకు అవకాశాలు దక్కాయి. ఎన్టీఆర్ నటించిన అరవింద సమేత వీర రాఘవ చిత్రంలో పూజా హెగ్డే సరసన సెకండ్ హీరోయిన్‌గా కనిపించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. అలానే థియేటర్ సినిమాలతో పాటు ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌లోనూ ఈషా రెబ్బ మంచి గుర్తింపు తెచ్చుకుంది. వెబ్ సిరీస్‌ల ద్వారా కొత్త తరహా ప్రేక్షకులకు చేరువైంది. డిజిటల్ మీడియాలో ఆమె చేసిన పాత్రలు ప్రశంసలు అందుకున్నప్పటికీ.. ఆమెకు సరైన బ్రేక్ దక్కడం లేదు. రీసెంట్ గానే 3 రోసెస్ సీజన్ 2 వెబ్ సిరీస్ తో ప్రేక్షకులను అలరించింది. దాదాపు 12 ఏళ్ల కెరీర్‌లో ఒక భారీ హిట్ కోసం ఎదురుచూస్తూ తనదైన శైలిలో రాణిస్తుంది. ఇక ఈ ఏడాది ఈ యంగ్ బ్యూటీ నటించిన చిత్రం "ఓం శాంతి శాంతి". తరుణ్ భాస్కర్ హీరోగా ఈ మూవీ తెరకెక్కింది. కానీ ఈ చిత్రం ప్రేక్షకులను మెప్పించడంలో విఫలమైంది. అయితే ఈమె దర్శకుడు తరుణ్ భాస్కర్‌తో రిలేషన్‌లో ఉందంటూ గత కొంత కాలంగా వస్తున్నాయి. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రావొచ్చని సోషల్ మీడియాలో జోరుగా చర్చ నడుస్తోంది. ఈ క్రమంలోనే లేటెస్ట్ గా విశాఖపట్నంలో ఈ ముద్దుగుమ్మ సందడి చేసింది. కాగా ఆరోగ్యంతోనే అందం ముడిపడి ఉందని, అందుకోసం యువత ఫిట్‌నెస్‌కి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హీరోయిన్ ఈషా రెబ్బ అన్నారు. ప్రముఖ వెల్నెస్, హెల్త్‌కేర్ సంస్థ కలర్స్ ఏర్పాటుచేసిన నూతన బ్రాంచ్ 'కలర్స్ 2.0'ను గాజువాకలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రస్తుతంలో తాను రెండు సినిమాల్లో నటిస్తున్నట్టు చెప్పారు. పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం అందం సిద్ధిస్తుందన్నారు. విశాఖ అంటే తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యం, అందంపై శ్రద్ధ అత్యంత అవసరమని పేర్కొన్నారు. బరువు తగ్గడం, జుట్టు, చర్మ సమస్యలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. కలర్స్ సంస్థ సేవలు ఇప్పటికే అనేక మందిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయని తెలిపారు. 5ఎం మీడియా ఆధ్వర్యంలో జైదీప్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక యువత పాల్గొన్నారు.

# రెండు అగ్ర చిత్రాల మధ్య ఆసక్తికరమైన పోరు







ప్రస్తుతం రెండు అగ్ర చిత్రాల మధ్య ఆసక్తికరమైన పోరు సాగుతోంది. ఒకవైపు యుద్ధతంత్రం, దేశభక్తి కలగలిసిన 'ధురంధర్ 2' ప్రేక్షకులను ఆలోచింపజేస్తుంటే, మరోవైపు పక్కా మాస్ అంశాలతో 'ఉస్తాద్ భగత్ సింగ్' థియేటర్లను హోరెత్తిస్తోంది. అయితే, కథాబలం, వసూళ్ల పరంగా చూసుకుంటే'ధురంధర్ 2' పైచేయి సాధించి విజేతగా దూసుకుపోతోంది. దర్శకుడు ఆదిత్యధర్ తీర్చిదిద్దిన'ధురంధర్ 2' కేవలం ఒక సినిమాగా కాకుండా, ప్రేక్షకుడికి ఒక సరికొత్త అనుభూతిని పంచడంలో విజయవంతమైంది. వాస్తవ ఘటనలను కళ్లకు కట్టినట్లు చూపడం, హమ్జా పాత్రలో రణ్‌వీర్ సింగ్ మైండ్ గేమ్, ఊహకందని ట్విస్ట్‌లు ఈ సినిమాను భారీ బ్లాక్ బస్టర్ దిశగా పయనింపచేస్తున్నాయి. నాలుగు గంటల నిడివి ఉన్నప్పటికీ, దర్శకుడు మెయింటైన్ చేసిన ఉత్కంఠ వల్ల కుటుంబ ప్రేక్షకులు, క్లాస్ ఆడియన్స్... మాస్ ఆడియన్స్ తో కలిసి ఈ చిత్రానికే నీరాజనాలు పడుతున్నారు.

'కల్ట్ క్లాసిక్' స్టేటస్‌ను ధురంధర్ 2 సొంతం చేసుకుంది. నిజ జీవితంలోని పాత్రలను వెండితెరపై చూస్తున్న ప్రేక్షకులు మైమరిచిపోతున్నారు. పవన్ కళ్యాణ్ తనదైన శైలిలో 'ఉస్తాద్ భగత్ సింగ్'తో మాస్ సెంటర్లను షేక్ చేస్తున్నారు. హరీష్ శంకర్ మార్క్ డైలాగులు, పవర్ స్టార్ మేనరిజమ్స్ అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నాయి. అయితే, ఈ సినిమా ప్రధానంగా మాస్ ప్రేక్షకులను, ఫ్యాన్స్‌ను మాత్రమే దృష్టిలో పెట్టుకుని తీయడంతో, కంటెంట్ పరంగా 'ధురంధర్ 2'తో పోలిస్తే కొంచెం వెనుకబడింది. బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ సాధించినప్పటికీ, లాంగ్ రన్‌లో నిలబడాలంటే ఈ చిత్రం పెద్ద మాయాజాలం చేయాల్సిందే. ప్రస్తుతానికి కలెక్షన్ల పరంగా, విమర్శకుల ప్రశంసల పరంగా 'ధురంధర్ 2' రికార్డులను తిరగరాస్తోంది. 'ఉస్తాద్ భగత్ సింగ్' పవన్ కళ్యాణ్ స్టామినాతో తన ఉనికిని చాటుకుంటున్నప్పటికీ, 'ధురంధర్ 2' సృష్టించిన ప్రభంజనాన్ని ఉస్తాద్ తట్టుకోలేకపోతోంది. విభిన్నమైన కథలను ఇష్టపడే ప్రేక్షకులు 'ధురంధర్2'కు పట్టం కడుతుండగా, కమర్షియల్ ఎంటర్‌టైన్‌మెంట్ కోరుకునే వారు 'ఉస్తాద్' వైపు మొగ్గు చూపుతున్నారు.

# కిరణ్ అబ్బవరం ఓటీటీ ఎంట్రీ..



## 'గువ్వల చెరువు ఘాట్' ఫస్ట్ లుక్ విడుదల!


వరుస విజయాలతో జోరుమీదున్న యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. ముంబై వేదికగా జరిగిన హాతీఱఎవ ఎఱుఎవశీరాతీవంవత్ం 2026' గ్రాండ్ ఈవెంట్‌లో ఆయన నటిస్తున్న తొలి వెబ్ సిరీస్ 'గువ్వల చెరువు ఘాట్' (Guvvala Cheruvu Gh̃a) నుంచి ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియో అధికారికంగా విడుదల చేసింది. రాయలసీమ నేపథ్యంలో ప్రసిద్ధ 'గువ్వల చెరువు ఘాట్' ప్రాంతం ఆధారంగా ఒక ఇంటెన్స్ పొలిటికల్ రివేంజ్ డ్రామాగా ఈ సిరీస్ తెరకెక్కుతోంది. 'డియర్ కామ్రేడ్' చిత్రంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న భరత్ కమ్మ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు దర్శకత్వం వహిస్తుండగా, విడుదలైన గ్లింప్స్‌లో కిరణ్ అబ్బవరం మాస్ అండ్ రగ్గడ్ లుక్‌లో కనిపిస్తూ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచారు. ఇందులో కిరణ్‌తో పాటు 'మసూద' ఫేమ్ తిరువీర్, సీనియర్ నటుడు సిద్ధిక్ మరియు సంయుక్త మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల 'క' (ఖూూ) సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న కిరణ్ అబ్బవరం, అదే ఊపుతో ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా ద్వారా 2026లో ఓటీటీ ప్రేక్షకులను పలకరించబోతున్నారు. భరత్ కమ్మ మార్క్ మేకింగ్ మరియు పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సిరీస్‌పై అంచనాలను భారీగా పెంచుతున్నాయి.

# మరోసారి మణిరత్నం రెహమాన్ కాంబో.. విజయ్ సేతుపతి, సాయి పల్లవిలతో కొత్త ప్రాజెక్ట్



దిగ్గజ దర్శకుడు మణిరత్నం తన ఆస్థాన సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్‌తో మరోసారి చేతులు కలుపబోతున్నాడు. 1992లో 'రోజా' సినిమాతో మొదలైన వీరిద్దరి అద్భుత ప్రయాణం, ఇప్పుడు 19వ సారి ఈ కొత్త సినిమాతో కొనసాగబోతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి హీరోగా నటించబోతుండగా.. 'నేచురల్ స్టార్' సాయి పల్లవి మణిరత్నం సినిమాలో హీరోయిన్‌గా నటించబోతుంది.గత కొద్ది రోజులుగా ఈ సినిమాకు యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ పనిచేస్తారనే ప్రచారం జరిగినప్పటికీ, వాటన్నింటికీ చెక్ పెడుతూ మద్రాస్ టాకీస్ సంస్థ రెహమాన్ పేరును అధికారికంగా ప్రకటించింది. ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం కోసం రెహమాన్ ఇప్పటికే ఒక పాటను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. మద్రాస్ టాకీస్ మరియు లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ ఏడాది జూలై నాటికి ప్రారంభం కానుంది.

# దురంధర్-2కు బిగ్ షాక్..




## ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైన ప్రింట్!

రణవీర్ సింగ్ హీరోగా, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ థ్రిల్లర్, మోస్ట్ అవైటెడ్ మూవీ 'దురంధర్-2' ఉగాది సందర్భంగా గురువారం రోజున థియేటర్లలో విడుదలైంది. రిలీజ్ అయిన తొలిరోజే బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తున్న నేపథ్యం చిత్రబృందానికి బిగ్ షాక్ తగిలింది. ఈ సినిమా విడుదలైన తొలిరోజే పైరసీ బారిన పడటమే కాకుండా సరిహద్దులు దాటి పాకిస్థాన్ కు చేరినట్లు వార్తలు రావడం మేకర్స్‌కు ఆందోళన కలిగిస్తోంది. విడుదలైన తొలిరోజే రూ.100 కోట్లకు పైగా వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద భారీ విస్ఫోటనం సృష్టించిన ఈ సినిమాకు పైరసీ రూపంలో పెద్ద ముప్పు వచ్చి పడింది. సినిమా విడుదలైన కొన్ని గంటల్లోనే ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైంది. పాకిస్థాన్ చేరిన ప్రింట్ ఈ సినిమాపై పాకిస్థాన్ దేశంలో అధికారికంగా నిషేధం ఉంది. కానీ పాక్‌లో పైరసీ ప్రింట్ అప్పుడు వైరల్ అవుతోంది. లాహోర్ వంటి నగరాల్లో జర్నలిస్టులు కూడా తమ ఇంట్లోనే టీవీల్లో ఈ సినిమాను పైరసీ వెబ్‌సైట్ల ద్వారా చూస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. పాకిస్థాన్‌లోని కొన్ని అండర్ గ్రౌండ్ మార్కెట్లలో ఈ సినిమా డీవీడీలు కూడా అందుబాటులోకి వచ్చాయని నెట్టింట ప్రచారం జరుగుతోంది. పాక్ ఉగ్రవాదాన్ని అణచివేసే కథతో వచ్చిన ఈ సినిమాపై ఆ దేశంలో నిషేధం కొనసాగుతోంది. పైరసీని పక్కన పెడితే ఇండియన్ సినిమాపై పాక్‌లో ఉన్న క్రేజ్‌కు ఇది నిదర్శనమని కొందరు అభిప్రాయపడుతున్నారు. పైరసీ సైట్లలో హెచ్‌డీ ప్రింట్.. తెలుగు ప్రేక్షకులకు షాక్ పైరసీ సైట్లలో హైక్వాలిటీ ప్రత్యక్షం కాగా.. పైరసీని ప్రోత్సహించవద్దని, అది నేరమని సినిమా అభిమానులు అభిప్రాయపడుతున్నారు. భారీ బడ్జెట్‌తో, అదిరిపోయే గ్రాఫిక్స్‌తో రూపొందించిన ఈ చిత్రాన్ని మొబైల్స్‌లో చూడవద్దని దర్శకుడు ఆదిత్య ధర్ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. ఓ వైపు పైరసీ కలవరపెడుతుంటే.. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లోనే అభిమానులకు నిరాశే ఎదురైంద. సాంకేతిక కారణాల వల్ల, డబ్బింగ్ పనుల్లో జాప్యం వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో చాలా చోట్ల తెలుగు వెర్షన్ షోలు రద్దయ్యాయి. దీంతో అభిమానులు థియేటర్ల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# ఓటీటీలో కంటెంట్ 'జాతర'..



## ప్రైమ్ వీడియో నుంచి 55 కొత్త ప్రాజెక్టులు!

ఓటీటీ దిగ్గజం అమెజాన్ ప్రైమ్ వీడియో తన సబ్‌స్క్రైబర్ల కోసం కళ్లు చెదిరే భారీ అప్‌డేట్‌ను ప్రకటించింది. ముంబై వేదికగా గురువారం నిర్వహించిన 2026' గ్రాండ్ ఈవెంట్‌లో ఏకంగా 55 కొత్త సినిమాలు మరియు వెబ్ సిరీస్‌లను అనౌన్స్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది.ముఖ్యంగా తెలుగు మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి సారించిన ప్రైమ్ వీడియో, మన ప్రేక్షకులను అలరించేందుకు భారీ పెట్టుబడులతో క్రేజీ ప్రాజెక్ట్‌లను సిద్ధం చేసింది. 'హనుమాన్' స్టార్ తేజ సజ్జా హోస్ట్‌గా వ్యవహరించనున్న గ్లోబల్ హిట్ రియాలిటీ షో 'ది ట్రైటర్స్' ఇప్పుడు తెలుగులోకి వస్తుండటం విశేషం, ఇందులో 20 మంది సెలబ్రిటీలు పాల్గొనబోతున్నారు. ఇదే కాకుండా యంగ్ హీరో కిరణ్ అబ్బవరం డిజిటల్ ఎంట్రీ ఇస్తున్న 'గువ్వల చెరువు ఘాట్' వెబ్ సిరీస్‌ను భరత్ కమ్మ దర్శకత్వంలో తిరువీర్, సంయుక్త మీనన్ కీలక పాత్రలతో రూపొందిస్తున్నారు. పీరియాడిక్ క్రైమ్ డ్రామాగా వస్తున్న 'ఇసాకపట్నం'లో ఐశ్వర్య రాజేష్, సముద్రఖని నటిస్తుండగా, వీటితో పాటు 'జగమే సంగీతం', 'గల్లీ' వంటి సరికొత్త షోలు మరియు 'ఇన్‌స్పెక్టర్ రిషి సీజన్ 2' కూడా తెలుగులో సందడి చేయనున్నాయి.సీక్వెల్స్ విషయానికి వస్తే, ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న 'మీర్జాపూర్'ను ఈసారి ఫీచర్ ఫిలిం రూపంలో థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు. అలాగే షాహిద్ కపూర్, విజయ్ సేతుపతిల 'ఫర్జీ సీజన్ 2', జితేంద్ర కుమార్ 'పంచాయత్ సీజన్ 5', అడివి శేష్ స్పై థ్రిల్లర్ 'గూఢచారి 2 (+2)' వంటి బ్లాక్‌బస్టర్ సిరీస్‌లు త్వరలోనే ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానున్నాయి. బాలీవుడ్ నుంచి విజయ్ వర్మ 'మట్కా కింగ్', ఇండియన్ సూపర్‌హీరో సిరీస్ 'వాన్ష -- ది కలియుగ వారియర్స్', భువన్ బామ్ నటిస్తున్న 'ది రెవల్యూషనరీస్', హృతిక్ రోషన్ నిర్మాణంలో వస్తున్న 'స్టార్మ్ (ూశీతీఎ)' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలు ఈ లైనప్‌లో ఉన్నాయి. క్రైమ్, థ్రిల్లర్, కామెడీ మరియు సూపర్‌హీరో వంటి విభిన్న జోనర్లలో రాబోతున్న ఈ 55 ప్రాజెక్ట్‌లతో 2026 సంవత్సరం ఓటీటీ ప్రియులకు అసలైన సినిమా జాతరను తలపించబోతోంది.